RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 31 ఆదివారం 07 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-



## వెళ్లి రావయ్యా మళ్లీ రావయ్యా

- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ మహా గణపతి
- గణేశునికి అడుగడుగునా నీరాజనం పలికిన భక్తులు
- హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టిన పోలీసులు
- ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం
- భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం
- భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు
- గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు



హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఈసారి గణనాథుడు భక్తుల నీరాజనాలందుకున్నాడు. 11 రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న మహా గణపతి, గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. ఈ క్రతువు చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు బారులుతీరారు. దీంతో నగర నడిబొడ్డున సాగర ప్రాంతం జన సందోహంగా మారింది. జైబోలో గణేశ్ మహారాజ్ కీ జై! అంటూ జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి చూస్తుండగానే కనురెప్పపాటు కాలంలో ఆ పార్వతీ తనయుడు గంగ ఒడిలోకి చేరాడు. శుక్రవారం అర్ధరాత్రి చివరిసారిగా కలశపూజ నిర్వహించారు. శనివారం వేకువజామున 69 అడుగుల ఎత్తు, 50 టన్నులున్న గణనాథుడిని ప్రత్యేక వాహనంపైకి చేర్చారు. పూజల అనంతరం సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక చర్యలను చేపట్టారు.

**కనుల పండువగా సాగిన మహాగణపతి శోభాయాత్ర :** మహాగణపతి శోభాయాత్ర ఆద్యంతం కనుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర గంగమ్మ దిశగా సాగింది. భక్తులు గణనాథుడిపైకి పూలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో

- మిగతా 2 లో



## బాలాపూర్ లడ్డు @రూ.35 లక్షలు



- ఈ ఏడాది వేలంలో రూ.35 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ
- రూ. 35 లక్షలకు లడ్డూను లడ్డూను దక్కించుకున్న దశరథ్ గౌడ్
- గతేడాది రూ. 30.01 లక్షల రికార్డు బ్రేక్
- 31 ఏళ్లుగా బాలాపూర్ గణేషుడి వద్ద కొనసాగుతున్న లడ్డూ వేలం పాట
- 1994 లో 450 రూపాయలతో మొదలైన వేలం

బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట ముగిసింది. ఏటేటా భక్తుల్లో అంచనాలను పెంచుతూ దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారిని ఆకర్షించే ఈ లడ్డూ వేలం పాట, ఈ ఏడాది మరింత రసవత్తరంగా సాగింది. 31 ఏళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగిన వేలం పాటలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో రూ.35 లక్షల ధర పలికింది. ఈసారి వ్టెలం పాటలో కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథగౌడ్ లడ్డూను దక్కించుకున్నారు.

- మిగతా 2 లో

## స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు కొత్త ఊపు


- ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు
- యువతలోని సృజనను షార్ట్ ఫిల్మ్‌లు వెలికి తీస్తున్నాయన్న నిమ్మల
- లఘు చిత్రాలు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తున్నాయని వ్యాఖ్య
- షార్ట్ ఫిల్మ్‌లు కొత్త టాలెంట్‌కు మంచి అవకాశమన్న మంత్రి
- సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో యువత అద్భుతమైన ఆలోచనలతో ముందుకు వస్తోందన్నారు



చేతిలో స్మార్ట్‌ఫోన్ వచ్చిన తర్వాత షార్ట్ ఫిల్మ్‌లకు విపరీతమైన ఆదరణ పెరిగిందని, అవి నేటి యువతలోని సృజనాత్మకతను వెలికితీయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు నిర్వహించిన నాలుగో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో యువత అద్భుతమైన ఆలోచనలతో ముందుకు వస్తోందన్నారు. కేవలం వినోదం పంచడమే కాకుండా,

- మిగతా 2 లో

## నేడు చంద్రగ్రహణం.. తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత




- చంద్రగ్రహణం కారణంగా తిరుమల ఆలయం మూసివేత
- భక్తులకు 15 గంటల పాటు నిలిచిపోనున్న దర్శనం
- ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు తాత్కాలికంగా రద్దు
- ఎల్లుండి ఉదయం నుంచి యథావిధిగా దర్శనాలు
- ప్రయాణ ప్రణాళికలు మార్చుకోవాలని భక్తులకు టీటీడీ సూచన

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేసింది. చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న (రేపు) శ్రీవారి ఆలయ ద్వారాలను దాదాపు 12 గంటల పాటు మూసివేయనున్నట్లు ప్రకటించింది. ఈ కారణంగా, భక్తులకు దాదాపు

- మిగతా 2 లో

## త్వరలోనే భారత్‌కు నీరవ్ మోదీ, మాల్యా...!

- తీహార్ జైలును పరిశీలించిన బ్రిటన్ బృందం
- ఢిల్లీలోని తీహార్ జైలును పరిశీలించిన యూకే క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ బృందం
- విజయ్ మాల్యా, నీరవ్ మోదీ వంటి వారి అప్పగింత ప్రక్రియపై ప్రధాన దృష్టి
- అవసరమైతే జైలులోనే 'ప్రత్యేక ఎన్‌క్లేవ్' ఏర్పాటు చేస్తామని భారత్ ప్రతిపాదన
- జైళ్ల పరిస్థితులపై యూకే కోర్టుల ఆందోళనలను తొలగించేందుకు ఈ చర్యలు
- ఖైదీల భద్రత, మానవ హక్కుల ప్రమాణాలపై యూకే అధికారులకు భారత్ హామీ



వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను దేశానికి రప్పించే ప్రయత్నాలను భారత్ ముమ్మరం చేసింది. ముఖ్యంగా విజయ్ మాల్యా, నీరవ్ మోదీ వంటి వారి అప్పగింత ప్రక్రియను వేగవంతం చేసేందుకు సరికొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. అవసరమైతే ఢిల్లీలోని తీహార్ జైలులోనే వారికోసం అత్యంత భద్రతతో కూడిన 'ప్రత్యేక ఎన్‌క్లేవ్' (ప్రత్యేక విభాగం) నిర్మిస్తామని యూకే అధికారులకు హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే బ్రిటన్‌కు చెందిన క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ (సీపీఎస్) బృందం

- మిగతా 2 లో

## ఏపీ లిక్కర్ కేసు... ముగ్గురికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు





- కేసులో ఏ31గా ఉన్న ధనుంజయ్ రెడ్డి, ఏ32గా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ఏ33గా ఉన్న బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది
- పాస్‌పోర్టులు కోర్టుకు అప్పగించాలని ఆదేశం
- మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు

ఏపీలో లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ31గా ఉన్న ధనుంజయ్ రెడ్డి, ఏ32గా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ఏ33గా ఉన్న బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరు రూ. లక్ష చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. దీంతో పాటు, ముగ్గురి పాస్‌పోర్టులను కోర్టుకు అప్పగించాలని షరతు విధించింది.మరోవైపు, ఇదే కేసులో రిమాండ్‌లో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా న్యాయస్థానం ఈ నిర్ణయం

- మిగతా 2 లో

## ఎర్రకోటలో భారీ దొంగతనం



- రూ.కోటి విలువైన బంగారు కలశాలు మాయం!
- ఎర్రకోటలో బంగారు కలశాలు చోరీ, ఎవరూ లేని సమయంలో దొంగతనం
- పూజ కోసం తీసుకువచ్చిన 760 గ్రాములు బంగారు కలశంతో పాటు, వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశం
- కనిపించలేదని వ్యాపారవేత్త సుధీర్ కుమార్ జైన్ పోలీసులకు ఫిర్యాదు

ఢిల్లీ ఎర్రకోటలో భారీ దొంగతనం జరగడం కలకలం రేపింది. ఇటీవల జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువైన రెండు కలశాలు చోరీ అయినట్లు అధికారులు చెప్పారు. పూజ కోసం తీసుకొచ్చిన కలశాలు కనిపించడం లేదని వ్యాపారవేత్త ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, సెప్టెంబర్ 3న ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం అనంతరం

- మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆపదలో అఫ్ఘాన్



కుంగదీసే పేదరికం, కనికరం లేని ప్రకృతి, ఆంక్షల కట్టడిలో పాలకులు... అఫ్ఘానిస్తాన్‌ను సదా విడీవిడవని విషాదాలు. విశాల ప్రపంచం ఒక దోసెడు తీరుబాటు చేసుకుని ఆపదలో ఉన్న అఫ్ఘాన్ పట్ల ఒక జానెడు సానుభూతి చూపవలసిన ఆపత్సమయమిది. నాలుగు సంవత్సరాల క్రితం అఫ్ఘానిస్తాన్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వం కూలిపోయింది. మతఛాందసులైన తాలిబన్లు మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకున్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేశారు. పౌర హక్కులను కాలరాచివేశారు. ఇస్లామిక్ చట్టాలను ఔదలదాల్చారు. ప్రపంచ దేశాల నుంచి సహాయ సహకారాలు నిలిచిపోయాయి. డోనాల్డ్ ట్రంప్ మళ్లీ అధికారానికి వచ్చిన తరువాత అమెరికా నుంచి అందుతున్న మానవతాపూర్వక సహాయమూ పూర్తిగా నిలిచిపోయింది. అఫ్ఘాన్ ప్రజల ఆర్థిక అవస్థలు మరింతగా మిక్కుటమయ్యాయి. ముఖ్యంగా ఆరోగ్య భద్రతా సదుపాయాలు పూర్తిగా కూలబడ్డాయి. తాలిబన్ల పాలనకు న్యాయబద్ధత కల్పించకుండా అఫ్ఘాన్ ప్రజలను ఆదుకోవడమెలా అనే విషయమై అనేక దేశాలు తర్జనభర్జన పడుతున్న తరుణంలో ఆ దేశంపై ప్రకృతి మరొకసారి ఆగ్రహించింది.ఆదివారం రాత్రి అఫ్ఘానిస్తాన్‌కు ఒక కాళరాత్రి. అఫ్ఘాన్ తూర్పు ప్రాంతంలో సంభవించిన భూ ప్రళయంలో వందలాది ప్రజలు చనిపోయారు. వేలాది జనులు గాయపడ్డారు. రిక్టర్ స్కేల్‌పై 6.3 తీవ్రతతో నమోదైన ఈ భూకంప ప్రభావిత ప్రదేశం మారుమూల, దుర్భేద్యమైన పర్వత శ్రేణుల మధ్య ఉండడంతో పాటు అక్కడి గృహాలు భూకంప తాకిడికి తట్టుకునేవి కాకపోవడంతో మృతుల సంఖ్య మరెంతో అధికంగా ఉండవచ్చు. అఫ్ఘానిస్తాన్‌కు భూకంపాలు అరుదు కాదు. తరచుగా ప్రాణాంతక భూకంపాలు సంభవించే దేశమది. ముఖ్యంగా ఈశాన్య అఫ్ఘాన్ ఈ ప్రాకృతిక విపత్తులకు నెలవుగా ఉన్నది. రెండు భిన్న టెక్టానిక్ ప్లేట్లు కలిసే హిందూ కుష్ పర్వత ప్రాంతంలో ఉన్న కారణంగా ఈశాన్య అఫ్ఘాన్ భూకంపాల తాకిడికి తరచు గురవుతోంది. 2023 అక్టోబర్‌లో హెరాత్ రాష్ట్రంలో సంభవించిన పెను భూకంపమే అందుకొక తార్కాణం. అప్పుడూ ఇప్పుడూ సంభవించిన ప్రాణనష్టం, ఆస్తినష్టం తక్కువేమీకాదు. అయితే అఫ్ఘాన్‌లో వలే పలు ఇతర దేశాలలో కూడా అంతే తీవ్రతతో సంభవిస్తున్న భూకంపాలలో ప్రాణ నష్టం, ఆస్తినష్టం తక్కువగా ఉంటోంది. అఫ్ఘాన్‌లో ఆ నష్టాలు భారీగా ఉండడానికి కారణమేమిటి? 'భూకంపాలు మనుషులను చంపవు, భవనాలు చంపుతాయి' అని అంటారు. భవనాల నిర్మాణ వైఫల్యం వల్లే భూకంపాల సమయంలో మనుషులు చనిపోవడం లేదా గాయపడడం జరుగుతుందనే వాదన భద్రతా నియమాలను పాటించకుండా నిర్మించిన భవనాలకు వర్తిస్తుంది. ఇది ఒక సరళీకృత వాదనే అయినప్పటికీ అది సూచిస్తున్న వాస్తవం కొట్టివేయలేనిది. ప్రస్తుత అఫ్ఘాన్ భూకంపం మాదిరిగానే 2011లో న్యూజీలాండ్‌లో అంతే తీవ్రతతో సంభవించిన భూ విపత్తులో కేవలం 185 మందే చనిపోయారు. ఆస్తినష్టమూ తక్కువే. ధరిత్రి దక్షిణ అంచున ఉన్న దక్షిణ అమెరికా దేశమైన చిలీలో సైతం రిక్టర్ స్కేల్‌పై 6కు మించిన తీవ్రతతో భూకంపాలు తరచు సంభవిస్తుంటాయి. అయినా ప్రాణనష్టం, ఆస్తినష్టం తక్కువగా ఉంటుంది. ప్రాణనష్టం అసలు ఉండని సందర్భాలే ఎక్కువ అని కూడా చెప్పవచ్చు. భవన నిర్మాణ నిబంధనలు కచ్చితంగా పాటించడం వల్లే ఆ ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కోగలుగుతున్నారు. మరి అఫ్ఘాన్‌లో పరిస్థితి భిన్నంగా ఉండడానికి అక్కడి పేదరికమే కారణమని మరి చెప్పనవసరం లేదు.ఆధునిక భవన నిర్మాణ సామగ్రిని ఉపయోగించుకోగల ఆర్థిక సామర్థ్యం అఫ్ఘాన్లకు లేదు. స్థానికంగా లభించే మట్టి, రాళ్లు, కలపను ఉపయోగించుకున్న గృహాలే అత్యధికంగా ఉంటాయి. ఈ కారణంగానే ఆదివారం రాత్రి భూకంపానికి వేలాది గృహాలు నేలమట్టమయ్యాయి. ఆ గృహాలేవీ ఇంజనీర్లు రూపొందించిన ప్రణాళికల ప్రకారం నిర్మాణమయినవి కావు. భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధరీతుల్లో కట్టుకున్న ఇళ్లు అవి. మరి తక్కువ తీవ్రతతో సంభవించిన భూకంపానికి సైతం కూలిపోవడంలో ఆశ్చర్యం లేదు. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని వారి ఆర్థిక స్థితిగతులకు అనుకూలంగా ఉండే గృహ నిర్మాణ పద్ధతులను ప్రోత్సహించవలసిన అవసరమున్నది. ప్రస్తుత విపత్తు వేళ అఫ్ఘాన్‌కు మన దేశం అందించే సహాయంలో ఆ సులభ, సరళ సాంకేతికతలూ ఉండవలసిన అవసరమున్నది. పేద ప్రజలకు ముఖ్యంగా భూకంపాల తాకిడి ఎక్కువగా ఉండే ప్రాంతాలలో భద్రమైన గృహ వసతి కల్పనకు వినూత్న పద్ధతులను అభివృద్ధిపరిచిన స్ట్రక్చరల్ ఇంజనీర్ ప్రొఫెసర్ ఆనంద్ స్వరూప్ ఆర్య (1931 - 2019)ను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవలసి ఉన్నది. అఫ్ఘాన్‌కు కానుకగా కాబూల్‌లో పార్లమెంటు భవనాన్ని నిర్మించిన భారత్, ఇప్పుడు భూకంప బాధిత ప్రాంతాలలో ప్రొఫెసర్ ఆనంద్ నిర్దేశించిన పద్ధతులలో వందలాది గృహాలు నిర్మించి అఫ్ఘాన్లను ఆదుకోవడం సముచితంగా ఉంటుంది.

## స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు కొత్త ఊపు

**మొదటిపేజీ తరువాయి** – సమాజంలో బాధ్యతను గుర్తుచేసే ఎన్నో మంచి లఘు చిత్రాలు వస్తున్నాయని ప్రశంసించారు. షార్ట్ ఫిల్మ్‌లు కొత్త దర్శకులు, నటీనటులకు తమ ప్రతిభను ప్రపంచానికి చూపించడానికి ఒక మంచి వేదికగా మారాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు పాలకొల్లు అందించిన సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు. దిగ్గజ దర్శకులు దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ మొదలుకొని ప్రముఖ నటులు అల్లు రామలింగయ్య, గీత రచయిత అనంత శ్రీరామ్, దర్శకుడు రేలంగి నరసింహారావు వంటి ఎందరో గొప్ప కళాకారులు ఈ గడ్డ నుంచే వచ్చారని ఆయన పేర్కొన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని ఆకాంక్షించారు.

## నేడు చంద్రగ్రహణం
## తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత



**మొదటిపేజీ తరువాయి** – 15 గంటల పాటు స్వామివారి దర్శన భాగ్యం ఉండదని స్పష్టం చేసింది.టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3:30 గంటల నుంచి, మరుసటి రోజు అంటే సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 3:00 గంటల వరకు ఆలయం మూసివేత కొనసాగుతుంది. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేయడం ఆనవాయతీ. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది.ఆలయం మూసివేత సందర్భంగా అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. సిఫార్సు లేఖలపై జారీచేసే దర్శనాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ మార్పుల దృష్ట్యా, తిరుమలకు యాత్ర పెట్టుకున్న భక్తులు తమ ప్రయాణ ప్రణాళికలను అందుకు అనుగుణంగా మార్చుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. వీలైతే, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే దర్శనం టికెట్లను బుక్ చేసుకోవడం మంచిదని సూచించింది. గ్రహణం ముగిసిన తర్వాత, సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం నుంచి ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి, దర్శనాలను యథావిధిగా పునఃప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

# వెళ్లి రావయ్యా మళ్లీ రావయ్యా

**మొదటిపేజీ తరువాయి** –

పాల్గొన్నారు. భారీ వినాయకుడిని చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా నీరాజనాలు పలికారు. శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి చేరుకున్నాడు.శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. వినాయక నిమజ్జనం సందర్భంగా నగరమంతా అధ్యాత్మిక వాతావరణం నెలకొంది.గంగమ్మ ఒడికి చేరిన గణపతి : ఖైరతాబాద్ గణేశ్ హుస్సేన్‌సాగర్ తీరానికి చేరగానే కోలాహలం అంబరాన్నంటింది. లక్షలాది మంది భక్తులు వినాయక నామ స్మరణతో సాగర తీరం మారు మోగింది. గణేశ్ మహరాజ్‌కి జై అంటూ భక్తులు హోరెత్తించారు. హుస్సేన్‌సాగర్‌లో ఏర్పాటు చేసిన నాలుగో క్రేన్ (బాహుబలి క్రేన్) వద్ద నిమజ్జనానికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేశారు.ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. టస్కర్‌పై ఏర్పాటు చేసిన వెల్డింగ్‌ను తొలగించారు.ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో మహాగణపతిని గంగమ్మ ఒడికి చేర్చారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది.వెళ్లిరా గణపయ్యా మళ్లీ రా గణపయ్యా అంటూ భక్తుల జయజయ ధ్వానాలు చేశారు.

**నిమజ్జన విధుల్లో 30వేల మంది పోలీసులు :**

ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పటిష్ట ఏర్పాట్లను చేపట్టారు. శోభాయాత్రను అడుగడుగునా సీసీకెమెరాలు, డ్రోన్లతో కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పర్యవేక్షించారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి నిమజ్జన కార్యక్రమం సాఫీగా జరిగేటట్లు పర్యవేక్షించారు. 30 వేల మంది పోలీసులు నిమజ్జన ఘట్టంలో విధులు నిర్వర్తిస్తున్నారు. 160 యాక్షన్ టీంలుక్షేత్రస్థాయిలో ఉన్నాయి. నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులు, 74 కృత్రిమ కొలనులు 134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు అధికారులు అందుబాటులో ఉంచారు.ఎక్కడా ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలను చేపట్టారు.

# బాలాపూర్ లడ్డు @రూ.35 లక్షలు

**మొదటిపేజీ తరువాయి** – బాలాపూర్ లడ్డూ వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న విజేత లింగాల దశరథ గౌడ్?ను ఉత్సవ కమిటీ సన్మానించింది. ఈ సందర్భంగా రూ.35 లక్షల నగదును దశరథగౌడ్ ఉత్సవ కమిటీకి అందజేశారు. బాలాపూర్ గణేశుడి లడ్డూ గతేడాది కంటే ఈ సంవత్సరం రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ వేలం పాటలో 38 మంది భక్తులు పాల్గొన్నారు."బాలాపూర్? గణేశుడి లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. నేను ఈ లడ్డూ దక్కించుకోవడం కోసం ఆరేళ్లుగా ప్రయత్నిస్తున్నాను. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ గణేశుడి లడ్డూ దక్కింది." - లింగాల దశరథ గౌడ్, లడ్డూ విజేత, కర్మన్‌ఘాట్.

**31 ఏళ్లుగా లడ్డూ వేలం పాట :** ఖైరతాబాద్ గణేశుడి తర్వాత భాగ్యనగరంలో అందరి దృష్టిని ఆకర్షించేది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట. ఇక్కడి లంబోదరుడి చేతిలో ఉండే లడ్డూ వేలం పాటతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంది. లడ్డూను ఎవరు దక్కించుకుంటే వారింట సిరి సంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే గణేశుడి లడ్డూ వేలం పాట కోసం సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తారు. 31 ఏళ్లుగా ఇక్కడ లడ్డూ వేలం పాట కొనసాగుతుంది. చాలా ప్రాంతాల్లో లడ్డూ వేలం పాటలు ఉన్నప్పటికీ, ఇక్కడి వేలం పాటపై తరతరాలుగా ఆసక్తి కొనసాగుతోంది.ప్రతి ఏటా లడ్డూ ధర పెరగడమే తప్ప తగ్గడం ఉండదు. అందుకే భక్తులంతా బాలాపూర్ లడ్డూ వేలం పాట కోసం ఆతృతగా ఎదురు చూస్తుంటారు. 1994లో రూ.450తో మొదలైన లడ్డూ వేలం, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ.వందలు, రూ.వేలు దాటి రికార్డు స్థాయిలో రూ.లక్షలు పలుకుతోంది. సుమారు 30 మంది స్థానికులు, స్థానికేతరుల మధ్య జరిగే ఈ వేలం పాటలో నువ్వా-నేనా అన్నట్లు జరుగుతుంది.

**ఏ సంవత్సరంలో ఎంత పలికింది :** 2001 వరకు బాలాపూర్ లడ్డూ రూ.వేలల్లోనే పలికింది. 2002లో కందాడ మాధవ రెడ్డి పోటీపడి రూ.లక్షా రూ.5 వేలకు లడ్డూ దక్కించుకున్నారు. ఆ తర్వాత ఏడాది నుంచి ఒక్కో రూ.లక్ష పెరుగుతూ వచ్చింది. 2007లో స్థానికుడు రఘునందన చారి రూ.4 లక్షల 15 వేలకు లడ్డూ దక్కించుకున్నారు. అప్పటి వరకు ఒక్కో లక్ష పెరుగుతూ వచ్చిన లడ్డూ ధర, ఏకంగా రూ.2 లక్షలు దాటింది. 2015లో బాలాపూర్ లడ్డూ రూ.10 లక్షలు దాటి రికార్డు సృష్టించింది. కల్లెం మదన్ మోహన్ రెడ్డి రూ.10 లక్షల 32 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. 2016లో రూ.4 లక్షలు పెరిగింది. ఆ సంవత్సరం మేడ్చల్?కు చెందిన స్కైలాబ్ రెడ్డి రూ.14 లక్షల 65 వేలకి కైవసం చేసుకున్నారు.2017లో నాగం తిరుపతి రెడ్డి రూ.15 లక్షల 60 వేలకు దక్కించుకోగా, 2018లోనూ స్థానికేతరుడు తేరేటి శ్రీనివాస్ గుప్తా రూ.16 లక్షల 60 వేలకు బాలాపూర్ లడ్డూను దక్కించుకున్నారు. వరుసగా మూడేళ్లు స్థానికేతరులనే బాలాపూర్ గణేశుడు కరుణించాడు. 2019లో జరిగిన వేలం పాటలో అవకాశం స్థానికులకు దక్కింది. కొలను రాంరెడ్డి రూ. 17 లక్షల 60 వేలు పాడి బాలాపూర్ లడ్డూను కైవసం చేసుకున్నారు. 2020లో కరోనాతో లడ్డూ వేలం పాటను రద్దు చేసిన ఉత్సవ సమితి, ఆ లడ్డూను ముఖ్యమంత్రి కేసీఆర్?కు అందజేశారు.

**గతేడాది రూ.30 లక్షలు దాటిన వేలం పాట :** 2021లో ఏపీ ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ నాదర్‌గుల్‌కు చెందిన మర్రి శశాంక్ రెడ్డితో కలిసి రూ.18 లక్షల 90 వేలకు బాలాపూర్ లడ్డూను కైవసం చేసుకున్నారు. ఏటా రూ.2 నుంచి రూ.3 లక్షలు పెరుగుతుందనుకున్న లడ్డూ ధర 2022లో ఏకంగా రూ.ఐదు లక్షలు పెరిగి రికార్డు సృష్టించింది. 2022లో రూ.24 లక్షల 60 వేలు పలికి భక్తులంతా మరోసారి బాలాపూర్ వైపు చూసేలా చేసింది. అలాగే 2023లో జరిగిన వేలం పాటలో తీవ్ర పోటీ నెలకొనగా, రూ.27 లక్షలకు స్థానికేతరుడైన దయానంద రెడ్డిని బాలాపూర్ లడ్డూ వరించింది. గతేడాది రూ.30 లక్షలు దాటింది. 2024లో రూ.30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు స్థానికుడైన కొలను శంకర్ రెడ్డి బాలాపూర్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది రూ.35 లక్షలకు లడ్డూను కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథగౌడ్ దక్కించుకున్నారు.

**వేలం పాట ద్వారా వచ్చే నగదుతో ఏం చేస్తారంటే :** లడ్డూ వేలం పాట ద్వారా వచ్చే నగదును ఉత్సవ సమితి గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేస్తుండటం ఇక్కడి మరో ప్రత్యేకత. ఇప్పటి వరకు రూ.1,60,87,970 ఖర్చు చేసినట్లు ఉత్సవ సమితి వెల్లడించింది. ఈ ఏడాది బాలాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణకు రూ.80 వేలు ఖర్చు చేసినట్లు ప్రకటించింది. గ్రామాభివృద్ధి కోసం వినియోగించిన నిధుల వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి తమ పారదర్శకతను ఉత్సవ సమితి చాటుకుంటోంది.

**స్వర్ణగిరి ఆలయ నమూనాలో తీర్చిదిద్దిన మండపం :** ఏటా చవితి పండుగను ఘనంగా జరుపుకోవడమే కాదు, బాలాపూర్‌కు వచ్చే భక్తులకు గణేశుడ్ని తనివి తీరా దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడంలో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి ఏటా ప్రత్యేకతను చాటుకుంటోంది. దేశంలోని పుణ్యక్షేత్రాల నమూనాలతో గణేశ్ మండపం సెట్స్ వేయడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఏడాది స్వర్ణగిరి ఆలయ నమూనాలో తీర్చిదిద్దిన మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ఎప్పుడూ లేనంతగా ఈసారి ప్రముఖుల తాకిడి బాలాపూర్ గణేశుడికి పెరిగింది.కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో పాటు పలువురు సినీ, వ్యాపార ప్రముఖులతో పాటు అధికారులు కుటుంబసమేతంగా తరలివచ్చి బాలాపూర్ గణేశుడి ఆశీస్సులు అందుకున్నారు. సామాన్య భక్తులు సైతం మొదటి రోజు నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అక్కడి పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఉత్సవ సమితి చివరి పూజ ముగిసిన తర్వాత బాలాపూర్ గణేశుడి ఊరేగింపు ప్రారంభమైంది. గ్రామంలోని గడపగడపకు దర్శనమిచ్చిన అనంతరం లంబోదరుడు బొడ్రాయి కూడలికి చేరుకుంటారు. అక్కడ ఉత్సవ సమితి ముఖ్య అతిథులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తుల సమక్షంలో వేలం పాటను నిర్వహించింది. విజేతలకు లంబోదరుడి చేతిలో ఉన్న లడ్డూను అందించిన తర్వాత భక్తుల జయ జయ ధ్వానాలు, కేరింతల మధ్య బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర వినాయక సాగరం వైపు కదిలింది.

# ఎర్రకోటలో భారీ దొంగతనం



**మొదటిపేజీ తరువాయి** –

పూజ కోసం తీసుకువచ్చిన 760 గ్రాములు బంగారు కలశంతో పాటు, వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశం కనిపించలేదని వ్యాపారవేత్త సుధీర్ కుమార్ జైన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూజా కార్యక్రమానికి ప్రముఖులు హాజరవ్వడంతో తాము పక్కకు వెళ్లామని అంతలోనే ఈ దొంగతనం జరిగిందని పేర్కొన్నారు.దీంతో పోలీసులు ఘటనా స్థలంలోని సీసీ కెమెరాను పరిశీలించారు. ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి పూజా సామగ్రి ఉన్న గదిలోకి వెళ్లి రెండు కలశాలను సంచిలో వేసుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అనంతరం అతడు అక్కడి నుంచి బయటకు జారుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుడిపై ఇప్పటికే పలు ఆలయాల్లో దొంగతనానికి యత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కలశాలను దొంగలిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.పోలీసుల తెలిపిన ప్రకారం, వ్యాపారవేత్త సుధీర్ జైన్ రోజూ పూజ కోసం కలశం తీసుకువచ్చేవారు. గత మంగళవారం కూడా ఆయన కలశాన్ని తెచ్చారు. ఆ వేడుకలో లోక్‌సభా స్పీకర్ ఓం బిర్లా కూడా పాల్గొన్నారు. అయితే ఆగస్టు 15కు ముందు కూడా ఇక్కడ భద్రతా ఉల్లంఘన జరిగింది. అంతుకుముందు ఆగస్టు 2న, అక్కడి భద్రతా సిబ్బంది డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమయ్యారు. ఆ ఘటన తరువాత ఏడుగురు పోలీసులను సస్పెండ్ చేశారు.ఎర్రకోటలో స్వాంత్రత్య వేడుకలకు ముందు తీవ్ర భద్రతా వైఫల్యం బయటపడింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ఎర్రకోటలో స్పెషల్ డ్రిల్ నిర్వహించినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. అందులోభాగంగా కొందరు భద్రతాధికారులు సాధారణ వ్యక్తుల్లా డమ్మీ బాంబుతో ఎర్రకోటలోకి ప్రవేశించారు. అయితే, అక్కడ విధుల్లో ఉన్న అధికారులు ఆ డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమయ్యారు. దీంతో వారిని సస్పెండ్ చేశారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎర్రకోట వద్ద భద్రతను పూర్తిస్థాయిలో సమీక్షించి, కట్టుదిట్టం చేశారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో పనిచేసే ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. డ్రోన్లతో నిఘాను పటిష్ఠం చేశారు. సీనియర్ అధికారులు, స్వాట్ బృందాలతో రెండంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. ఆ ఘటనతో ఢిల్లీ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌ను ముమ్మరం చేసి, భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# త్వరలోనే భారత్ కు నీరవ్ మోదీ, మాల్యా...!




**మొదటిపేజీ తరువాయి** –

ఇటీవల తీహార్ జైలును సందర్శించి ఇక్కడి పరిస్థితులను పరిశీలించింది.భారత జైళ్లలో సరైన వసతులు, భద్రత ఉండవని, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని గతంలో యూకే కోర్టులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇదే కారణంగా నిందితుల అప్పగింత అభ్యర్థనలను తిరస్కరించిన సందర్భాలు ఉన్నాయి. ఈ అడ్డంకిని తొలగించేందుకే భారత అధికారులు ఈ కొత్త ప్రతిపాదనతో ముందుకొచ్చారు. తీహార్ జైలు సందర్శనకు వచ్చిన యూకే బృందం ఇక్కడి హై-సెక్యూరిటీ వార్డును క్షుణ్ణంగా పరిశీలించి, కొందరు ఖైదీలతో కూడా మాట్లాడినట్లు సమాచారం.అప్పగింత ఒప్పందం కింద భారత్‌కు తీసుకొచ్చే నేరగాళ్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, వారికి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భారత అధికారులు స్పష్టం చేశారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని, న్యాయమైన విచారణ జరుపుతామని యూకే బృందానికి భరోసా ఇచ్చారు. ఈ చర్యల ద్వారా యూకే కోర్టుల సందేహాలను నివృత్తి చేసి, అప్పగింత ప్రక్రియను సాఫీగా ముందుకు తీసుకెళ్లవచ్చని భారత్ ఆశిస్తోంది.ప్రస్తుతం భారత్ తరఫున వివిధ దేశాల్లో సుమారు 178 అప్పగింత అభ్యర్థనలు పెండింగ్‌లో ఉండగా, వాటిలో దాదాపు 20 ఒక్క యూకేలోనే ఉన్నాయి. వీటిలో విజయ్ మాల్యా, నీరవ్ మోదీ కేసులే అత్యంత కీలకమైనవి. కింగ్‌ఫిషర్ అధినేత విజయ్ మాల్యా సుమారు రూ. 9,000 కోట్లు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు సంబంధించి రూ. 13,800 కోట్ల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరిద్దరి అప్పగింతకు యూకే కోర్టులు అంగీకరించినప్పటికీ, కొన్ని న్యాయపరమైన కారణాలతో ప్రక్రియ ఆలస్యమవుతోంది.

# ఏపీ లిక్కర్ కేసు... ముగ్గురికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు



**మొదటిపేజీ తరువాయి** – తీసుకుంది. అయితే, ఈ నెల 11వ తేదీన తిరిగి అధికారుల ఎదుట లొంగిపోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు జులై 20న మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. రెండుసార్లు రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా, కోర్టు వాటిని తిరస్కరించింది. ఈ నేపథ్యంలో, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎంపీగా తన ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందని ఆయన కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం మధ్యంతర బెయిల్‌కు అంగీకరించింది.

# అమీర్‌పేట్ గ్రామంలో వినాయక నవరాత్రులు



**మహేశ్వరం, తెలంగాణ సేన న్యూస్:** మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం వినాయక నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం 20 సంవత్సరాల నుంచి కురుమ సంఘం నిర్వహించడం జరిగింది. అన్నదాత సుఖీభవ సాయంత్రం ఊరేగింపు (నిమర్జనం) కార్యక్రమంలో లడ్డూ వేలంపాటలో 41.000 వేల రూపాయలు బిర్లా పాండు (లడ్డు) మూడవ సారి) కైవసం చేసుకున్నాడు, వారికి, వారి కుటుంబానికి విఘ్నేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఉండాలని కోరుతూ ఆ గణనాధుని వేడుకుంటూ కురుమ సంఘం సొసైటీ అధ్యక్షులు మల్గ శ్రీశైలం,కురుమ సంఘం కమిటీ సభ్యులు మాజీ 5వ వార్డు మెంబర్ సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడల మమత భాస్కర్,గారుముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ పెద్దలు మహేశ్వరం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి కరన్ కోట్ నందీశ్వర్ గారు%ః% సిహెచ్ యాదయ్య శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగినది మరియు ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ,శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగినది. కమిటీ సభ్యులు కడల హేమంత్, బీర్ల శివ, సంబ శ్రీశైలం, మల్గా మహేందర్, పెంటలమహేందర్ బీర్ల మధు, మల్గా శ్రీకాంత్‌లు తదితరులు మరియు కుల పెద్దలు, గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ సన్మానం






**నర్సంపేట తెలంగాణ సేన :ఈ రోజు నర్సం**పేట పట్టణానికి చెందిన గతం లో కాకతీయ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు, సామాజిక సేవకులు అయిన "బెజ్జంకి ప్రభాకర్" ను "ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంగా స్థానిక విజ్ డమ్ పాఠశాల యాజమాన్యం మరియు మదర్స్ ల్యాండ్ పాఠశాల యాజమాన్యం వారు బాలల హక్కుల పరి రక్షణ, బాలల సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న కృషికి గుర్తుగా శాలువా, పూల బోకే, పూల హారం తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమాజ సేవకులు "బెజ్జంకి ప్రభాకర్" మాట్లాడుచు అధ్యయనం, అధ్యాపకం, సామాజిక స్పృహ కలిగి ఉన్న వారే ఉత్తమ ఉపాధ్యాయులని తెలియజేశారు.బాలల హక్కుల పరిరక్షణ కొరకు, బాలల సమస్యల పరిస్కారం కొరకు సమాజం లోని ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యత గా పాటుపడాలని పిలుపు నిచ్చారు.బాలలకు సేవ చేయడం భగవంతుడికి సేవ చేసి నట్లుగా ప్రతి ఒక్కరూ భావించాలని అన్నారు.సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు అని బాలలను మంచి సరి అయిన మార్గం లో వెళ్ళేట్లుగా తీర్చి దిద్దాలని కోరినారు.ఈ కార్యక్రమం లో విజ్ డమ్ పాఠశాల నిర్వాహకులు జావిద్, జహంగీర్,మదర్స్ ల్యాండ్ పాఠశాల నిర్వాహకులు పాశికంటి రమేష్, ఉపధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# నిర్మల్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర లో హల్చల్ చేసిన మహిళ - కేసు నమోదు చేసిన నిర్మల్ పోలీసులు

## సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### – జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరిక




నిర్మల్:సెప్టెంబర్ 06:తెలంగాణ సేన న్యూస్ : నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా, నిజామాబాద్‌కు చెందిన నసీం బేగం అనే మహిళ బురఖా ధరించి హల్చల్ చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఆ మహిళ పై నిర్మల్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. అదే విధంగా, ఈ సంఘటనకు సంబంధించి తప్పుడు వార్తలు, వదంతులు ఎవరైనా సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరించారు.

# ముమ్మరంగా పారిశుధ్య పనులు

## ..పనులను పర్యవేక్షిస్తున్న ఈఓ అన్వర్ అలీ



**ముధోల్, సెప్టెంబర్ 6(తెలంగాణ వసేన న్యూస్):** మేజర్ గ్రామ పంచాయతీ ముధోల్ మండల కేంద్రంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శనివారం మండలకేంద్రమైన ముధోల్ లోని ఆయా కాలనీలలో తిరుగుతూ పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పనులను గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో అభివృద్ధితో పాటు స్వచ్ఛ వాతావరణం ఏర్పాటు చేయడం తమ బాధ్యతగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నా మనారు. అంతే కాకుండా వ్యాపారస్తులు, ప్రజలు పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్ వ్యర్థాల వాడకం నిషేధించి చెత్తను ఎక్కడంటే అక్కడ పడేయకుండా చెత్తబుట్టిలో వేసుకోవాలని సూచించారు.జమ చేసిన చెత్తను రోజు వారిగా చెత్త సేకరించే వాహనంలో వేసి సిబ్బందికి సహకరించాలని విన్నవించారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోజు వారిగా ఆయా వీధుల్లో మురికి కాలువలను శుభ్రం చేయడం,ఇంటింటికి వెళ్తూ చెత్తను సేకరించడం, ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించడం వంటి పలు విధులను చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత

## – ఆసుపత్రి అధికారులకు అంబులెన్స్ ను అందజేసిన బీజేపీ వెహికల్ ఇంఛార్జ్




**వేములవాడ,సెప్టెంబర్ 06 (తెలంగాణ సేన) :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో వేములవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అంబులెన్స్ ను అందించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వెహికల్ ఇంఛార్జీ సాంబాయిపల్లి శ్రీనివాసరెడ్డి శనివారం ఆ అంబులెన్స్ తో పాటు వాటికి సంబంధించిన పత్రాలను వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు అంద జేశారు. వేములవాడ నియోజకవర్గంలో రోగులకు అత్యవసర సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడనుంది. బండి సంజయ్ గతంలోనూ వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి అల్ట్రాసౌండ్ మెషిన్, 2 వెంటిలేటర్స్, 2 ఫెటల్ డాప్లర్స్, సీటీజీ మెషిన్, ఇన్ఫ్యూషన్ పంప్స్, సీపీఏపీ మెషిన్, 1 అంబులెన్స్ ను అందజేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు సైతం బండి సంజయ్ పెద్ద ఎత్తున వైద్య పరికరాలను అందించారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా సొంత ఖర్చులతో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువ గల వైద్య పరికరాలను అందించారు. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి పెద్ద ఎత్తున మెడికల్ ఎక్విప్ మెంట్లను అందించారు. కరోనా సమయంలోనూ వేలాదిమందికి రెమిడిసివర్ ఇంజక్షన్లను, పీపీఈ కిట్లను అందజేసి ప్రాణం పోశారు. బీజేపీ సురక్షా పేరిట వేలాది మందికి ఉచితంగా కాన్సంట్రేటర్స్, రక్త దానం చేశారు. త్వరలోనే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్సార్) కింద దాదాపు రూ.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందించేందుకు ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశారు. అతి త్వరలోనే ఆయా పరికరాలను వేములవాడ సహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు అందించనున్నారు.

# సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడిన కేటీఆర్......

- జేఎన్టీయూ విసి, సాంకేతిక విద్య కమిషనర్ తో మాట్లాడిన కేటీఆర్
- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచన
- రాష్ట్ర ప్రభుత్వం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం శాశ్వత భవనాల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్
- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరగతులకు ఆటంకం లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్, జేఎన్టీయూ విసి






**రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ 06 (తెలంగాణ సేన) :** సిరిసిల్ల ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిరిసిల్లలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.తమ హయాంలో ప్రారంభించిన జేఎన్టీయూ సిరిసిల్ల ఇంజనీరింగ్ కాలేజీకి అవసరమైన శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేములవాడలోని డిగ్రీ కాలేజీలో కొనసాగుతున్న ప్రస్తుత తాత్కాలిక తరగతి గదులకు తాళం వేయడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై పత్రికల్లో వచ్చిన వార్తను ఆయన సీరియస్‌గా తీసుకున్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు కేటీఆర్ వెంటనే రంగంలోకి దిగారు. జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డితో పాటు, సాంకేతిక విద్యా కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడారు.విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని, త్వరగా శాశ్వత భవనాలకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలని సూచించారు.అంతవరకు ప్రస్తుతం నడుస్తున్న తీరుగానే స్థానిక అగ్రహారంలోని డిగ్రీ కాలేజీ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వెంటనే కాలేజీతో అవసరమైన ఒప్పందం చేసుకొని పెండింగ్లో ఉన్న అద్దె బకాయిలను చెల్లించేలా చూడాలని కోరారు.ఈ అంశంలో సానుకూలంగా స్పందించిన టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించడంతో పాటు తరగతులకు ఎలాంటి అంతరాయం లేకుంటే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం 2021లో సిరిసిల్లలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేసింది. దీని కోసం రూ.402 కోట్లు కేటాయించారు. మొదటి విద్యా సంవత్సరంలో 360 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభించారు. ప్రస్తుతం సుమారు 1032 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 700 మందికి హాస్టల్ వసతి కూడా కల్పించారు. కొత్త భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు డిగ్రీ కాలేజీలో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్నారు.అయితే, కాలేజీ కమీషనర్ నుంచి తాత్కాలిక వసతి పొడిగింపు ఉత్తర్వులు రానందున, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ తరగతి గదులకు తాళం వేశారు.దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంశాన్ని తెలుసుకున్న కేటీఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడారు.జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీల,టీచింగ్ మరియు వసతికి సంబంధించిన ఈ సమస్యను పరిష్కరించడానికి జేఎన్టీయూ అధికారులు జులైలోనే కాలేజీ కమీషనర్ కు ప్రతిపాదనలు పంపినప్పటికీ, ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదు, వెంటనే ఈ అంశంలో తగిన అనుమతులు ఆదేశాలు స్థానిక డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కు ఇవ్వాలని కేటీఆర్ సూచించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 2023లోనే మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల స్థలం కేటాయించినందున, అక్కడ త్వరగా శాశ్వత భవనాల నిర్మాణ పనులు ప్రారంభించాలని,ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు తక్షణమే దృష్టి సారించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ అంశంలో వందలాది విద్యార్థుల సమస్యలపై వేగంగా స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడిన కేటీఆర్ కి విద్యార్థులు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.


# మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ సొంత ఊరులో బీఆర్ఎస్ కు ఎదురుదెబ్బ

డబల్ బెడ్రూంలో అవినీతి

రెడ్యా నాయక్ విలేజ ఉగ్గంపల్లిలో కాంగ్రెస్ జోరు

20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరికలు

ప్రభుత్వ విప్పు రామచంద్రు నాయక్ అభివృద్ధి చూసి పార్టీలో చేరికలు



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన సెప్టెంబరు 6 :** పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల సాధికులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల రాంరెడ్డి.ముఖ్య అతిథులుగా హాజరైన డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు,చిన్న గూడూరు మండల కేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల రాంరెడ్డి గారి స్వగృహంలో శనివారం రోజున కాంగ్రెస్ శక్తిని చాటే మరో చారిత్రాత్మక చేరికల కార్యక్రమం జరిగింది. చిన్న గూడూరు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దాసరి రాజు,ముదిరాజు,ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి 20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించిన వారు మండల సాధికులు, పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు హాజరై చేరికలకు ఊతమిచ్చారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన వారు బీసు శ్రీను, బీసు వెంకన్న, బీసు నాగేష్, గంగారబోయిన యాకన్న, బెత్తం చంద్రశేఖర్, బీసు రాజు, సుంకరి అశోక్, గంగారబోయిన రవి, మచ్చ మహేష్, బీసు ప్రశాంత్, ఇండ్ల వినయ్, చిత్తారి మదర్, బానోతు కిషన్, బీసు వెంకన్న, బీసు యాకన్న, అశోక్ లు కుటుంబ సమేతంగా కాంగ్రెస్ కండువాలు,కప్పుకున్నారు.బీఆర్ఎస్ పాలనపై మండిపడ్డ కమలాకర్‌ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి గోల్లభామలు చూపించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసి మోసం చేశారు. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని చెప్పి వేల కుటుంబాలను నిరాశలో ముంచారు. ఇప్పుడు ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మడం మానేశారు. ప్రజల మనసుల్లో బీఆర్ఎస్ అంటే మోసం, వంచన, అవినీతి అనే ముద్ర పడిపోయింది. అదే ఉగ్గంపల్లి, చిన్నగూడూరులో జరుగుతున్న భారీ చేరికలు స్పష్టం చేస్తున్నాయి" అన్నారు.రామచందర్ నాయక్ అభివృద్ధి ప్రతీ ఇంటికి కనబడుతోంది అదే సందర్భంలో కమలాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ గారు చేసిన అభివృద్ధి పనులు ప్రతీ ఇంటికీ కనబడుతున్నాయి. గ్రామాల్లో రోడ్లు, తండాల్లో సిమెంట్ రహదారులు, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రైతులకు బోనస్, రైతు రుణమాఫీ, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, తాగునీటి పథకాలు, సంక్షేమ పథకాలందరూ లబ్ధి పొందేలా కృషి ఇవన్నీ కాంగ్రెస్ పాలనలోనే జరిగాయి. ప్రజలు ఇప్పుడు తమ భవిష్యత్తును కాంగ్రెస్ పార్టీ ద్వారానే వెతుకుతున్నారు" అని స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్,కూలిపోతుంది,**

కాంగ్రెస్ నాయకులు,మాట్లాడుతూ ప్రజలు ఇక బీఆర్ఎస్‌కు చెక్ పెట్టారు. కాళేశ్వరం అవినీతి, ఉద్యోగాల మోసం, రైతుల వంచన ఇవన్నీ బీఆర్ఎస్ పతనానికి కారణం అవుతున్నాయి. కాంగ్రెస్ మాత్రమే ఈ రాష్ట్రాన్ని కాపాడగలదు. పేదల పాలన, రైతుల అభివృద్ధి, యువతకు భవిష్యత్తు కల్పించగల సామర్థ్యం కాంగ్రెస్‌కే ఉంది. ప్రజలు ఇప్పుడు కండువాలు మార్చుకుంటూ కాంగ్రెస్ వైపు వస్తున్నారు" అన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పట్ల రవికిరణ్, ఉగ్గంపల్లి గ్రామ అధ్యక్షులు గండ్ల భద్రయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భారతపురం యాకన్న, గ్రామ ఉపాధ్యక్షులు మేఘ్య నాయక్, సేవాలాల్ కమిటీ మండల అధ్యక్షులు అంగోత్ జగన్, యూత్ నాయకులు శ్రవణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిన్ని, నాయకులు ధరమల్ల వెంకన్న తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ శక్తిని ప్రదర్శించారు

# లంబాల, బంజారా,సుగాలి ఎస్టీ హెూదాపై అగ్గి!

## సుప్రీంకోర్టు ఆదేశాలు, పెరుగుతున్న రాజకీయ వేడి!!



**నిర్మల్:సెప్టెంబర్ 06:తెలంగాణ సేన న్యూస్.:** లంబాడీలు, బంజారా సుగాలి ఎస్టీ హెూదాపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి. లంబాడీలు ఎస్టీలేనా కాదా అని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను అడగాలని సుప్రీంకోర్టు కోరిన నేపథ్యంలో, వలసవాద లంబాడీలు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని లంబాడీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇది ఒకరకంగా ముఖ్యమంత్రిని బ్లాక్‌మెయిల్ చేయడమేనని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**అసలు వివాదం ఎక్కడ మొదలైంది?**

ఈ సమస్య కొత్తది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1976లో లంబాడీలను డీఎస్టీ (%ణవఅశీఱటఱవస ుతీఱఎవ%) తెగగా ఎస్టీల్లో చేర్చారు. విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారనే కారణంతో వారి అభివృద్ధి కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, దీన్ని ఆసరాగా చేసుకొని మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో బీసీ, ఓసీలుగా ఉన్న వలస లంబాడీలు ఉమ్మడి రాష్ట్రానికి వచ్చి ఎస్టీ సర్టిఫికెట్లు పొందారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన వారికి మాత్రమే ఎస్టీ సర్టిఫికెట్ ఉండాలని, వలస వచ్చిన వారికి బీసీ సర్టిఫికెట్లు ఇవ్వాలని, కబ్జా చేసిన భూములను నిజమైన ఎస్టీలకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఎన్నో ఏళ్లుగా న్యాయ పోరాటం కొనసాగుతోంది.

**ఆదివాసీల ప్రశ్నలు, లంబాడీలకు సవాళ్లు**

సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో ఆదివాసీ సంఘాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. జనాభా వృద్ధిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, "1976లో మీ జనాభా ఎంత? ఇప్పుడు అది 20 లక్షలకు ఎలా పెరిగింది? ఒక్క లంబాడీ రోజుకు ఎంతమంది పిల్లలను కంటున్నాడు?" అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ జనాభా పెరుగుదల వెనుక వలసలదే ప్రధాన పాత్ర అని వారి వాదన. అలాగే, 2000 నుంచి 2006 మధ్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వేల సంఖ్యలో కొత్త తండాలు ఏర్పడ్డాయని, అటవీ ప్రాంతాలను కబ్జా చేశారని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో 50 కుటుంబాల ఎస్టీ సర్టిఫికెట్లను రద్దు చేసి, కేసులు నమోదు చేసిన సందర్భాలను వారు ఉదాహరణగా చూపుతున్నారు. ముధోల్ నియోజకవర్గంలో కూడా ఇలాంటివి దాదాపు 500 తండాలు ఏర్పడ్డాయని, వీరంతా బీసీలకు చెందిన వ్యక్తులని వారి వాదన.

**విద్య, భూముల్లో ఆధిపత్యం**

ఆదివాసీ సంఘాల ఆరోపణల ప్రకారం, లంబాడీలు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల్లో ఆదివాసుల వాటాను దోచుకుంటున్నారు. విద్య పరంగా రిజర్వేషన్లను వినియోగించుకొని, సంక్షేమ పథకాలను చేజిక్కించుకుంటూ ఆదివాసులను అన్యాయం చేస్తున్నారని వారు వాదిస్తున్నారు. ఉద్యోగాల విషయానికి వస్తే, అటెండర్ స్థాయి నుండి ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వరకు లంబాడీలే బలపడి, అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ స్థాయి నుండి కేంద్ర మంత్రుల వరకు కూడా లంబాడీ తెగకు చెందిన వారే ఉన్నారని, రాజకీయంగా వారు బలపడి ఆదివాసులకు దక్కాల్సిన న్యాయాన్ని అడ్డుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, ఆవేదన!**

సుప్రీంకోర్టు విచారణ జరుగుతున్న తరుణంలో, కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన నాయకులను పార్టీ నుంచి బహిష్కరించాలని కోరడం అన్యాయమని, ఇది సుప్రీంకోర్టును కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వారు మండిపడుతున్నారు. ఆదివాసులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని, లేదంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నారు. ఐటీడీఏ వంటి సంస్థల్లో కూడా లంబాడీ తెగకు చెందిన అధికారులే ఉన్నారని, దీనివల్ల ఆదివాసీలకు న్యాయం జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను, ఉద్యోగాలను లంబాడీలు దోచుకున్నారని, అందుకే సుప్రీంకోర్టు ఈ సమస్యపై సమగ్ర దర్యాప్తు చేసి, అర్హత లేని వారికి ఎస్టీ హెూదాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిజమేమిటో నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే**

లంబాడీ తెగకు చెందిన నాయకులు రాజకీయంగా బలంగా ఉన్నారని, దాదాపు 20 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకునే సత్తా వారికి ఉందని, ఈ బలంతోనే బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆదివాసీ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఖానాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సుమన్ రాథోడ్ ఎస్టీ కాదని హైకోర్టు స్పష్టంగా తీర్పు ఇవ్వడం, ఆమె ఎస్టీ సర్టిఫికెట్‌ను రద్దు చేయడం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తోంది. ఇలాంటి స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, తాము ఎస్టీలమని లంబాడీలు ఎలా చెప్పుకోగలుగుతున్నారు? దీనిపై ప్రభుత్వాలు నిజాలను వెల్లడించాల్సిందేనని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా రాజకీయాలను పక్కన పెట్టి, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వాస్తవ నివేదికను సమర్పించాలని వారు ఆశిస్తున్నారు. సుప్రీంకోర్టు నిజాలను దర్యాప్తు చేసి, ఎవరు అభివృద్ధి చెందారు, ఎవరు వెనుకబడి ఉన్నారో తేల్చి, అర్హత లేని వారికి ఎస్టీ హెూదాను రద్దు చేయాలని వారు కోరుతున్నారు.

**వెంక గారి భూమయ్య**
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863



# ఈ.ఎం.ఆర్.ఎస్ క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి....

## – మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్












**కోనరావుపేట, సెప్టెంబర్ 06 (తెలంగాణ సేన): :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి, విప్, కలెక్టర్ కలిసి కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి బలాన్నిస్తాయి. ఈ.ఎం.ఆర్.ఎస్ క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించాలి" అని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీడా మైదానంలో నేర్చుకున్న క్రమశిక్షణ, పోరాటపటిమ విద్యార్థుల భవిష్యత్తు జీవితంలో దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇందుకు తగిన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి, విప్,జిల్లా కలెక్టర్ లను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# ధర్మోర లో లడ్డూ వేలం కైవసం చేసుకున్న గీజా భూమన్న



**లోకేశ్వరం:సెప్టెంబర్ 06:తెలంగాణ సేన న్యూస్.:** లోకేశ్వరం మండలంలోని ధర్మర గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో 43 వేలకు గిజా భూమన్న లడ్డు కైవసం చేసుకున్నారు. గ్రామస్తులు భూమన్న కు గణపతి ఆశీస్సులు ఉండాలని కోరుతూ ఘనంగా సత్కారం చేశారు . అలాగే భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ శారదా భాస్కర్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం అందిస్తాం మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్

## పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండంగా ఉంటుంది



**సెప్టెంబర్ 06 ( ప్రతినిధి బాసర ) తెలంగాణ సేన :**నిర్మల్ జిల్లా :-బాసర మండల కేంద్రంలో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండంగా ఉంటుందని కీర్గుల్ ( కే ) గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు మొన్నటి భారీ వర్షం వల్ల దెబ్బతిన్న పంటలను రోడ్లను తదితర సమస్యలను పరిశీలించిన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లె నారాయణరావు పటేల్ గారు బాధితులతో మాట్లాడుతూ ఎవరు కూడా ఆందోళన చెందకూడదు రాష్ట్ర ప్రభుత్వం మీ వెంట ఉంటుంది ప్రతి సమస్యను సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి మరియు ఆయా శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారాన్ని ఇప్పిస్తానని గ్రామస్తులతో మాట్లాడేరు . గత ప్రభుత్వంలో రామ్ మందిర్ కోసము భూమి పూజ చేసి ఇప్పటివరకు ఇలాంటి స్పందన రాలేదని తెలియజేశారు . ఇప్పుడు నేను దేవదాయ శాఖ మంత్రిని విన్నవించి రామ్ మందిర్ ఆలయం కడదామని హామీ ఇచ్చారు. అనంతరం . భారీ వర్షాల వల్ల కొట్టుకపోయిన గ్రావెల్స్ రోడ్లను ఏం బడే వేపిస్తా అని హామీ ఇచ్చార కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే. గారు ముత్యం రెడ్డి.సాయి రెడ్డి మాజీ ఎంపీటీసీ. బాసర మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్. బిసి సెల్ అధ్యక్షుడు జంగం రమేష్. కీర్గుల్ ( కె )దేవేందర్ మాజీ సర్పంచ్. కదం వెంకట్రావు పటేల్ . సంద రాజేందర్. సాయినాథ్ పాటిల్. జె శ్రీనివాస్ గంగాధర్ . డి భోజరం పాటిల్. మరియు ముధోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగారెడ్డి గారు నిర్మల్ జిల్లా %చీూఖ×% నాయకుడు న్యాయవాది జంగం శశిధర్ గారు శిందే లక్ష్మణ్ గారు మరియు వారితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న సోషల్ వెల్ఫేర్ కమిషనర్ సీతాలక్ష్మి.....



**వేములవాడ,సెప్టెంబర్ 06 (తెలంగాణ సేన) :** రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కమిషనర్, ఐఏఎస్ అధికారి సీతాలక్ష్మి శనివారం రోజున వేములవాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.ఆలయ కార్యనిర్వాహక అధికారి రమాదేవి సీతాలక్ష్మికి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.ఆమె వెంట ప్రోటోకాల్ సహాయక నిర్వహణ అధికారి జి.అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ,నాగుగురు నరేందర్,జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు,ఆలయ సిబ్బంది ఉన్నారు.

# జి.పి. లడ్డా టిటిసి మరియు డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**భైంసా:సెప్టెంబర్ 06:తెలంగాణ సేన న్యూస్.** :భైంసా పట్టణంలోని జిపి లడ్డా టిటిసి కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాటలను బోధించడం మరియు అధ్యాపకుని యొక్క విలువలను పాఠశాల యొక్క విద్య విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి సంజు కుమార్ మరియు యాజమాన్యం ఎం .శివాజీ, కే. రవి కె .శ్రీనివాస్ జె. లఖన్ సార్ ఆకాష్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో వైభవంగా వినాయక నిమజ్జన శోభయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ :సెప్టెంబర్ 06: తెలంగాణ సేన న్యూస్. :** నిర్మల్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరు కున్నాయి. భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన గణనాథుడికి వీడ్కోలు పలి కేందుకు, పట్టణంలో వినాయక నిమజ్జన శోభయాత్రను బీజేఎల్పీ నాయకుడు, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం రోజున ప్రారంభించారు. పట్టణంలోని బుధవార్ పేట్, గాంధీనగర్‌లోని 1, 2, 3, 4వ నెంబర్ల వద్ద ఉన్న గణేష్ మండపాల వద్దకు వచ్చిన ఎమ్మెల్యే, నిమజ్జన కార్యక్రమాన్ని లాంఛనంగా మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులందరూ శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన శోభయాత్రను నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పలువురు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని నిమజ్జనం







**ముధోల్, 06 సెప్టెంబర్ (తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్:మండలంలోని బోరిగాం గ్రామాల్లో శనివారం వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలో పదకొండు రోజుల పాటు భక్తులు ప్రతిష్ఠించిన వినాయకునికి పూజ లను చే సి శోభాయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా మండపాల నిర్వాహకులు ప్రత్యే కంగా అ లంకరించిన ట్రాక్ట ర్లలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠి ంచారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా డిజే సౌం డ్ తో సంస్కృతిక పాటలతో యువకులు, చిన్నారులు నృత్యాలు చేశారు. వినాయక సెలవిక అంటూ స్వామీ వారికి మొక్కులను చెల్లించుకున్నారు. శోభ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై బిట్ల పెర్సిస్ పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు

# ఆటో కార్మికుల పొట్టకొట్టొద్దు .. ఏ ఐ టి యు సి నాయకులు




**తెలంగాణ సేన :** ఆటో కార్మికుల పొట్ట కొట్టవద్దని నాయకులు ఏ ఐ టి యు సి నేతలు శివలింగు కృష్ణ, సర్గం రాజేశం అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మల్లన్న సాగర్ ఆటో కార్మికులు ఆటోలు నిలిపే స్థలంలో, గుర్తు తెలియని వ్యక్తులు షెడ్డు నిర్మించారని ఆ షెడ్డును తొలగించాలని ఆటో కార్మికులు ఆందోళన చేపట్టారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ నేతలు శివలింగు కృష్ణ స్వర్గం రాజేష్ మాట్లాడుతూ, మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు, కష్టాల కడలిలో ఉన్నారని ఆ ప్రాంతం వారు కొంత మంది జీవనోపాధి కోసం ఆటో నడిపిస్తూ గజ్వేల్ నుండి మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు నడిపించే ఆటోలు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఒక స్థలంలో నిలుపుతున్నారని ఆ ప్రాంతాన్ని, కాళీ చేసే విధంగా గుర్తుతెలియని వ్యక్తులు అక్కడ షెడ్ నిర్మించారని, ప్రభుత్వం నిర్మించినా ప్రైవేటు వారు నిర్మించిన ఇక్కడ షెడ్ తొలగించి ఆటో కార్మికులకు అండగా నిలవాలని మానవతా దృక్పథంతో మల్లన్న సాగర్ ఆటో కార్మికులకు అండగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షులు చింతకింది శ్రీనివాస్, ఆటో యూ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నాయకుల పరామర్శ




**లోకేశ్వరం :సెప్టెంబర్ 06:తెలంగాణ సేన న్యూస్. :** లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజ నేయులు వాళ్ల మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న లోకేశ్వరం మండల మాజీ జడ్పీటిసి నగరం నారాయణ రెడ్డి లోకేశ్వరం మాజీ పిఏసిఎస్ చైర్మన్ చిన్నారావ్ లోకేశ్వరం మాజీ సర్పంచ్ మెండె శ్రీధర్ లోకేశ్వరం మాజీ ఎంపీటీసీ జయసాగర్ రావ్ లోకేశ్వరం మండల మాజీ ఎంపీపీ మామిడి నారాయణ రెడ్డి దర్మోర మాజీ సర్పంచ్ భాస్కర్ తెలంగాణ ఉద్యమ కారుల సంఘం లోకేశ్వరం మండల అధ్యక్షులుసంటెన్న సార్ తదితరులు పరామర్శించి మనో ధైర్యాన్ని కలిగించారు.

# మిడ్జిల్ మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి

## యుపియస్, జడ్పీహెచ్ఎస్, కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులకు సన్మానం


## ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి పునాది - కాంగ్రెస్ పార్టీ నేతలు






**తెలంగాణ సేన న్యూస్: మిడ్జిల్, :** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నేడు మిడ్జిల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి గారు హాజరై ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా నాయకులు, కాంగ్రెస్ నాయకత్వం లో యుపియస్, జడ్పీహెచ్ఎస్ కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల త్యాగమే సమాజ నిర్మాణానికి పునాది అని, వారి సేవలను గుర్తించి ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పత్రికా మిత్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుని శోభయాత్ర



**తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం వెంకంబావి తండాలో భజరంగ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణనాధుని చివరి రోజు మాజీ గ్రామ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ ఆధ్వర్యంలో గణనాథునికి పూజలు నిర్వహించి లడ్డు పాట వేశారు. ఈ సందర్భంగా పిటీఎన్ సేవ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ ఆధ్వర్యంలో గణనాధుని శోభయాత్రకి వచ్చినటువంటి అతిథులకు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకంబావితండ గ్రామ యువకులు ముఖ్యంగా మద్యానికి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని యువకులకు సూచించారు. భజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ అభివృద్ధి కొరకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురువుల పాత్ర ఎంతో గొప్పది



**తానూర్ :సెప్టెంబర్ 06:తెలంగాణ సేన న్యూస్.:** వాగ్దేవి హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు ఘనంగా సత్కారం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులని పాఠశాల డైరెక్టర్ పి.అరవింద్ రెడ్డి, డాక్టర్ రాజు అన్నారు. సౌభాగ్యావతి గురుమ్మా లక్ష్మి బాయి, డాక్టర్ రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, మెమొంటోలను అందించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ, తన గురువుల కృషి వలనే తాను ఇప్పుడు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నానని, తన విజయం వెనుక గురువుల ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ పి.అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్మై మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థులకు మంచి మార్గనిర్దేశం చేసే వ్యక్తులుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పుంద్ర అరవింద్ రెడ్డి, కరస్పాండెంట్ అవినాష్, మేనేజ్‌మెంట్ సభ్యురాలు సుమలత, ప్రిన్సిపాల్ కిరణ్ మైతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమ్మాలు ఆశయాల సాధనకై పాటుపడదాం.




**కొత్తగూడ తెలంగాణ సేన.: ..** సిపిఐ ఎంఎల్ కొత్త గూడా,గంగారం సంయుక్త మండలాల కమిటీ సభ్యుడు ముద్రపోయిన కొమ్మాలు ఆశయాల సాధనకు పాటుపడదామని సిపిఐ ఎంఎల్ పాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోపన్న జిల్లా నాయకులు సూర్యములు అన్నారు. మండలంలోని గుండం తిమ్మాపురం గ్రామానికి చెందిన ముద్రబోయిన కొమ్మాలు గత రాత్రి అనారోగ్యంతో మరణించారు. ఆయన అంతిమ యాత్ర అనంతరం మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూణెం ప్రభాకర్ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న కొమ్మాలు అకాల మృతి ఈ ప్రాంత విప్లవద్యమానికి తీరని లోటు అని అన్నారు. ఉమ్మడి కొత్తగూడ మండలం లో పీడిత ప్రజలు తమ హక్కుల కోసం సాగించిన వర్గ పోరాటాలలో కొమ్మాలు క్రియాశీలకంగా పాల్గొన్నారని అన్నారు. చెన్నికాకు సమ్మెలు పోడు భూముల పట్టాలపై ఉద్యమం, గిట్టుబాటు ధరకోసం పోరాటం అనేక ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా ఆగస్టు నెలలో మహబూబ్నగర్ కు సైతం హాజరయ్యారని గుర్తు చేసుకున్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన నేటి తరుణంలో కొమ్మాలు అకాల మరణం తీరని లోటు అని అన్నారు. ముందుగా మౌనం పాటించారు. సిపిఐ ఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, తో పాటుగా విప్లవ సంస్థల మండల డివిజన్ జిల్లా నాయకులు గ్రామ మాజీ సర్పంచులు ఈ సంతాప సభకు హాజరయ్యారు..

# జమ్మికుంట పట్టణంలోని 9వ వార్డు గణేష్ లడ్డును కైవసం

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు - బుడిగె శ్రీకాంత్



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 06** బీజమ్మికుంట పట్టణ 9వ వార్డులో యువమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గణనాధుని నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ గారు విజయవంతంగా లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా బుడిగె శ్రీకాంత్ గారు మాట్లాడుతూ, “వినాయకుడి ఆశీర్వాదంతో అందరికీ ఐశ్వర్యం, ఆనందం కలగాలని మనసారా కోరుకుంటునాన్నని అన్నారు. సమాజంలో సానుభూతి, ఐక్యత, సదభిప్రాయం పెంపొందించుకోవడంలో ఇలాంటి వేడుకలు ఎంతో ముఖ్యమైనవి” అని తెలిపారు.లడ్డూ వేలం పాటలో స్థానిక ప్రజలు, యువకులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం



## నక్క రాములు గౌడ్

**తెలంగాణ సేన :** రాబోయే స్థానికి సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు శనివారం గజ్వేల్ లో నక్క రాములు గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యం అని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు ఉన్నారని,బి ఆర్ ఎస్ పార్టీ దాదాపు పది సంవత్సరాల పాలనలో ప్రజలకు మేలు చేసిన దాఖలాలు లేవని, రేషన్ కార్డు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కి దక్కిందని, బిఆర్ఎస్ పార్టీలో నాయకులు జేబులు నిండాయని, సామాన్య ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదని, దిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత బిఆర్ఎస్, కే దక్కిందని అన్నారు బిఆర్ఎస్ నేతలు అక్రమాలకు పాల్పడిన విషయం స్వయంగా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూతురు కవిత చెప్పిన విషయం మనకు అందరికీ తెలిసిందే అని అన్నారు

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ వేడుకలు





**ముధోల్,06సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్):** మండలం కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవా న్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు గీత జ్యో తి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృ ష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ మంచి తత్వవేత్తగా ఉపాధ్యాయులుగా ఎనలేని సేవలు చేశారన్నారు. దేశానికి రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి ఉపాధ్యాయ లో కానికి వన్నెతెచ్చినట్లు మహనీయుల ను పేర్కొన్నారు. దీంతో విద్యార్థినీల కు ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టత ను తెలియజేశారు. అనంతరం వి ద్యార్థులు లఘునాటికను ప్రదర్శించి భక్తి గీతాలను పాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవంగా శాలు వాతో సన్మానించి మెమొంటాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, స్వర్ణలత, అంజుమ్ పర్వీన్, నీరజ,షాయిదా పర్వీన్, కవిత, కొక్కుల గంగాధర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తండ్రిలా రక్షణ.. తల్లిలా అండ

**పోలీస్ వ్యవస్థ సమాజానికి రక్షణ కవచం**

**పోలీస్ ధైర్యానికి ప్రతిరూపం..న్యాయానికి మార్గదర్శకం**

**పోలీస్ అంటే భయం కాదు భరోసా**

**పోలీస్ సేవలకు సెల్యూట్!**



**తెలంగాణ సేన న్యూస్ ఆదిలాబాద్ జిల్లా (సెప్టెంబర్ 6 ):-** "పోలీస్ అంటే కేవలం నేరస్తులను పట్టుకునేవ్యవస్థ మాత్రమే కాదు. వారు సమాజానికి రక్షణకవచంగా నిలుస్తూ, నిరంతరం శ్రమిస్తూ ప్రజలకుభద్రతను కల్పిస్తూకోసంపాటుపడుతున్నారు. ఒక సమాజం శాంతంగాజీవించాలంటే పోలీస్ వ్యవస్థ బలోపేతంకావాల్సిందే. ఎవరూ చూడని చోట న్యాయం కోసంపోరాడే వీరులు పోలీస్ సోదరులు. "సేవే మాధ్యేయం, రక్షణే మా కర్తవ్యము" అనే ఉద్దేశంతోవారు అహర్నిశలు కష్టపడుతున్నారు.నిత్యం విధుల్లో నిమగ్నమై, కుటుంబాలను వదిలేసిసమాజానికి రక్షణగా నిలిచే పోలీసులకు నిజమైనగౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడే వీరుల వల్లనేప్రజలు హాయిగా జీవించగలుగుతున్నారు. వీరుఉంటేనే సమాజంలో శాంతి నెలకొంటుంది. పోలీస్ లు నేరాలనువ్యవస్థ లేకుండా మనుగడను ఊహించటంఅసాధ్యం. చిన్నపాటి కేసుల నుండి, పెద్దఅరికట్టే వరకూ వీరి పాత్ర అసాధారణం. సైన్యందేశానికి రక్షణగా నిలుస్తే, పోలీసులు ప్రజలకురక్షణగా ఉంటారు. కేవలం నేరాలను అరికట్టడమేసామాజిక సేవలోనూ పోలీసులుముందుంటారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాపోలీసులు "ఫ్రెండ్లీ పోలీసింగ్" విధానంతో ప్రజలకుమరింత చేరువయ్యారు. పోలీస్ అంటే భయం అనేభావనను తొలగించి, "పోలీసులు మాకు రక్షణ"అనే నమ్మకాన్ని ప్రజల్లో పెంచే విధంగా పోలీసింగ్వ్యవస్థ రూపుదిద్దుకుంది. ఇది కేవలం భద్రతకేకాకుండా, ప్రజల సమస్యలనువినడానికి, వారికి న్యాయం చేయడానికి,సేవలందించడానికి పోలీసుల పాత్ర మరింత పరిమితం విస్తరించింది. అదిలాబాద్ జిల్లాలోని తెలంగాణ వ్యాప్తంగా పోలీసులు తమఅంకితభావాన్ని సేవా నిరతిని నిరూపించకుంటున్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకచర్యలు, బాలల హక్కుల పరిరక్షణ డ్రగ్స్ అరికట్టేమార్గదర్శక విధానాలు, ట్రాఫిక్ నియంత్రణ,యువతను చట్ట వ్యతిరేక కార్యకలాపాల నుంచికాపాడే చైతన్య కార్యక్రమాలు- ఇవన్నీ పోలీస్ వ్యవస్థచేస్తున్న సేవలలో కొన్నివి మాత్రమే. పోలీసులుప్రజలకు నిజమైన భరోసా కల్పించేలా, "ప్రజలకోసం 100%ప్రజలతో కలిసి" అనే విధానంతోముందుకు సాగుతున్నారు. నేరాలను అరికట్టడమేకాకుండా, ప్రజల నిత్యజీవితంలో మంచిని తీసుకు రావడానికి కూడా కృషి చేస్తున్నారు.

**పోలీస్ జీవితం..త్యాగానికి ప్రతిరూపం**

పోలీసుగా పని చేయడం అంటే కేవలం ఓ ఉద్యోగంకాదు. ఇది ఒక బాధ్యత ఒకకర్తవ్యము. ఒకసారి ఖాకీదుస్తులు ధరించిన తర్వాతవ్యక్తిగత జీవితం మొత్తంమారిపోతుంది.విధుల్లోమునిగిపోయికుటుంబా నికినికి దూరంగా ఉంటూ పండుగలు, ప్రత్యేకసందర్భాలు మిస్ అవుతూప్రజల రక్షణ కోసం తమ

జీవితాన్ని అంకితం చేయడంఅంటే చిన్న విషయం కాదు.వారికి సెలవులు సరిగ్గా లేవు.విధుల్లో ఉండటం వల్ల కుటుంబానికి దూరంగాఉంటారు. స్ట్రెస్, ఒత్తిడి,నిద్రలేమి ఇవన్నీ వారి జీవితంలో భాగ్యమే అయినప్పటికీ క్షణం కూడా వెనుకడుగు వేయకుండా ప్రజల అండగా ఉంటారు ఒక సామాన్య ఉద్యోగితో పోలిస్తే పోలీసులు ఎక్కువ పని చేయాలి చిన్న తప్పిదం జరిగిన అందరూ చూపు వారిపైనే ఉంటుంది కానీ వారు చేసే మంచి పనులు వారు చేసే త్యాగం చాలా వరకు ప్రజలకు తెలియదు నిజంగా మీరు సమాజానికి రక్షణ కవచం!

**పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్ళు**

అధిక పని భారం, తక్కువ వేతనం, ఒత్తిడి నిద్రలేమి- ఇవన్నీ పోలీసాధికారుల జీవితంలో సాధారణ సమస్యలు కానీ, నిత్యం ప్రజల కోసం పనిచేస్తూ కూడా, వాళ్ల ఎప్పుడు ప్రభుత్వానికి తమ కష్టాలను చెప్పుకోలేరు వారి సమస్యలను ప్రభుత్వం గమనించి పోలీస్ అధికారులకు మరింత మద్దతుగా నిలవాలి. మంచి వేతనాలు, సరైన సెలవులు, మానసిక ఒత్తిడి తగ్గించే చర్యలు తీసుకుంటే వాళ్ళు మరింత నిబద్ధతతో పని చేయగలుగుతారు.

**సమాజ బాధ్యత పోలీసులకు గౌరవం ఇవ్వాలి**

సమాజం మారితేనే పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. కొన్నిసార్లు చిన్నప్పటి సంఘటనల వల్ల ప్రజలు పోలీసులపై నెగిటివ్గా ఆలోచించి పరిస్థితి ఏర్పడుతుంది. కానీ ఒక్కసారి వాళ్ళ కష్టాన్ని వారి త్యాగాన్ని అర్థం చేసుకుంటే, పోలీసులు చేసే సేవలు ఎంతో విలువైన ఓ తెలుస్తుంది నేరాల నియంత్రణలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం పోలీసులు చేసే పనిని గౌరవించాలి వారు రాత్రి%శీ%బావళ్ళు శ్రమిస్తున్నారని గుర్తించాలి పోలీస్ అంటే శిక్షించేవారు కాదు రక్షించేవారు. అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి పోలీస్ అంటే కేవలం లాటి

పట్టు కున్న వ్యక్తి కాదు పోలీస్ అంటే ధైర్యం ధర్మం న్యాయం ప్రజాసేవ వీరిని గౌరవించడం మన బాధ్యత. వీరి సేవలకు నిజమైన నివాళి అర్పించాలంటే పోలీసు వ్యవస్థను గౌరవించాలి. వారి కృషిని మెచ్చుకోవాలి "పెండ్లి పోలీసింగ్" ద్వారా ప్రజల మనసులు గెలుచుకుంటున్న పోలీస్ సోదరులు మనస్ఫూర్తిగా సెల్యూట్!

***తెలంగాణ సేన న్యూస్ ప్రత్యేక కథనంగా,పోలీస్ సేవలకు హృదయపూర్వక నమస్సుమాంజలి!***

***"పోలీస్ సోదరులారా మీకు మా సెల్యూట్!"***

## టీటీడీకి రూ.కోటి విరాళం అందజేసిన అజ్ఞాత భక్తుడ



టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి బెంగళూరుకు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు శుక్రవారం రూ. కోటి 50 వేలను విరాళంగా అందించారు. తిరుమల శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి బెంగళూరుకు చెందిన ఓ అజ్ఞాత భక్తుడుశుక్రవారం రూ. కోటి 50 వేలను విరాళంగా అందించారు. ఈ మేరకు దాత విరాళం డీడీని తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు అందజేశారు.ఈనెల 6న అనంత పద్మనాభ వ్రతం..తిరుమలలో ఈనెల 6 అనంత పద్మనాభ వ్రతాన్ని నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తుంది. ఉదయం 6 గంటలకు శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుంచి ఊరేగింపుగా శ్రీ భూవరాహస్వామి ఆలయం పక్కనున్న స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకువెళ్లి అర్చకులు ఆగమొక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ అధికారులు వివరించారు. అనంతరం శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేస్తారన్నారు.అనంతపద్మనాభస్వామివారి అవతారంలో ఉన్న శ్రీమహావిష్ణువును ప్రార్థిస్తూ గృహస్థులు సౌభాగ్యంకోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారని తెలిపారు. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వెల్లడించారు.తిరుమల శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, అనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారని వివరించారు

## ఈ నెల 18 నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు శాసనసభ సమావేశాలు, ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతాయని గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ను విడుదల చేశారు. అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు శాసనసభ సమావేశాలు, ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతాయని గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ను విడుదల చేశారు. ఈ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తున్నారోనన్న విషయాన్ని ప్రకటించలేదు.దాదాపు 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించే అవకాశమున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఏడాది పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరిగే అవకాశముంది. ఇటీవల రాష్ట్రంలో వచ్చిన వరదలు, వర్షాలకు జరిగిన నష్టం, తదితర అంశాలపై పవర్పాయింట్ ప్రజెంటేషన్లు కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పథకాల అమలుపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చలు జరగనున్నాయి.

# నష్టాల్లో మైక్రో బ్రూవరీస్.. సొమ్మంతా సర్కార్ ఖజానాకే

**మైక్రో బ్రూవరీస్.. లాస్ వ్యాపారం!**

**దరఖాస్తు ధర లక్ష.. కోట్లలో పెట్టుబడి**

**బీరు అమ్మినా..అమ్మకున్నా శ్లాబ్ మేర**

**ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ చెల్లించాల్సిందే**

**రాష్ట్రంలోని 18 బ్రూవరీలన్నీ నష్టాల్లోనే**

దాసోహం ఎక్సైజ్ శాఖ పరిధిలో అత్యంత నష్టదాయకమైనది ఉన్నదంటే అది మైక్రో బ్రూవరీ వ్యాపారమేనని అనుభవంలోకి వచ్చింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము చేసుకునేందుకు వ్యాపారులను ముగ్గులోకి దించాలని యోచిస్తున్నది. ఎక్సైజ్ శాఖ పరిధిలో అత్యంత నష్టదాయకమైనది ఉన్నదంటే అది మైక్రో బ్రూవరీ వ్యాపారమేనని అనుభవంలోకి వచ్చింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము చేసుకునేందుకు వ్యాపారులను ముగ్గులోకి దించాలని యోచిస్తున్నది. ఖజానాను నింపుకునేందుకు గల్లీగల్లీలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు అత్యంత ఉత్సాహం చూపుతున్నది. ఔత్సాహిక వ్యాపారులు మాత్రం ఆచితూచి అడుగులేయాలని యోచిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 18 మైక్రో బ్రూవరీలకు అనుమతులు ఉన్నాయి.ఇందులో ఒక్కటి, రెండు మినహామిస్తే మిగతావన్నీ నష్టాల్లోనే ఉన్నాయి. పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగే వచ్చే పరిస్థితి లేదని వాటి వ్యాపారులు అంటున్నారు. తొందరపడి ఎవరూ కూడా ఇందులో పెట్టుబడులు పెట్టొద్దని, తాము నిలువెల్లా మునిగిపోయామని హెచ్చరిస్తున్నారు. రాబడి లేక యంత్రాలు అమ్ముకొని ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ ట్యాక్స్ చెల్లిస్తున్నామని వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితుల కారణంగా ఈ తాజా బీరుకు డిమాండ్ లేదని వ్యాపారులు చెప్తున్నారు. నైట్లైఫ్ ఎక్కువగా ఉన్నచోటే దీనికి డిమాండ్ ఉంటుందని నిరూపితమైంది.గత రెండేండ్లుగా హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోవడం, సాఫ్ట్వేర్ ఉద్యోగాల్లో కోతలు, ఆర్థికమాంద్యం తదితర కారణాలతో యువతలో ఖర్చు చేసే సామర్థ్యం కూడా తగ్గిపోయింది. ప్రధానంగా ఐటీ రంగంలో భారీ కుదుపు రావడం కూడా నైట్లైఫ్ తగ్గిపోయిందని చెప్తున్నారు. ఐదేండ్ల కిందటి వరకు జూబ్లీహిల్స్ ప్రాంతంలో నైట్లైఫ్ ఎక్కువగా ఉండేది. పబ్బులు, బార్లు కస్టమర్లతో సందడిగా ఉండేవి.

దీంతో ఈ ప్రాం తంలో 8 మైక్రో బ్రూవరీలుపెట్టారు.ప్రస్తుతం ఇందు లోకేవలం ఒక్క మైక్రోబ్రూవరీ మాత్రం లాభనష్టాలతోపనిలేకుండా నడుస్తుం డగా, మిగతావి 50 శాతం నష్టాల్లో ఉన్నట్టుఎక్సైజ్నివేదికలే చెప్తున్నా యి.16 కార్పొరేషన్లలో ఏర్పాటుకు దరఖాస్తులుఇన్నాళ్లూ రాష్ట్ర రాజధానికే పరిమితమైన మైక్రో బ్రూవరీలు త్వరలోరాష్ట్రంలోనిఅన్ని కార్పొరేషన్లలో అందుబాటులోకితీసుకొస్తూ రేవంత్రెడ్డి సర్కారు ఈ మేరకు ఉత్తర్వులను జారీచేసింది.ఈనేపథ్యంలో రాష్ట్రంలోని 16కార్పొరేషన్లపరిధిలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇన్స్టాంట్ కాఫీ తరహాలో అప్పటికప్పుడు తాజా బీరును తయారు చేసి అకడికకడే విక్రయించే యూనిట్లను మైక్రో బ్రూవరీ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 25లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ సూచించింది. అనుమతి పొందినవారు 180 రోజుల వ్యవధిలో మైక్రో బ్రూవరీని ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని నొటిఫికేషన్లో పేర్కొన్నది.కోట్లల్లో యంత్రాల ఖర్చుమైక్రో బ్రూవరీ ఏర్పాటు కోసం దరఖాస్తు ఫారం ధర రూ.1 లక్ష, బ్రూవరీ ఫీజు రూ.5 లక్షలే అయినా యంత్రాల ఖర్చు కోట్లల్లో ఉంటుంది. అనుమతి పొందిన తర్వాతే వ్యాపారికి అసలు వ్యవహారం మొదలవుతుంది. మైక్రోబ్రూవరీ, వినియోగ స్థలం కలిసి కనీసం 1,000 గజాలు అవసరం. అది కూడా ప్రైమ్ ఏరియాలోనే ఉండాలి కాబట్టి, బిలియనీర్లు తప్ప సాధారణ వ్యాపారులు ఇంత విలువైన స్థలాన్ని కొనలేరు. స్థలాన్ని లీజుకు తీసుకోవాల్సి వచ్చిన దానికీ ఖరీదు ఎక్కువగానే ఉంటుంది. హైదరాబాద్లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో 1,000 గజాల ఖాళీ స్థలానికి కనీసం నెలకు రూ.5 లక్షలు ఉంటుంది. ఇందులో మిషనరీ ఏర్పాటుకు బల్క్ లీటర్ల కెపాసిటీని బట్టి రూ.కోటి నుంచి రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుంది.మూడు శ్లాబులుగా విభజనమైక్రోబ్రూవరీని మూడు శ్లాబులుగా విభజించారు. ఇందులో రోజుకు 250 బల్క్ లీటర్ల బీరు కెపాసిటీ బ్రూవరీ, 500 బల్క్ లీటర్లు, 1,000 బల్క్ లీటర్ల చొప్పున శ్లాబులుగా విభజించారు. రోజుకు ఎంత బీరు



విక్రయిస్తారో ముందుగానే నిర్ణయించుకొని ఆ మేరకు ఎక్సైజ్ శాఖ నుంచి సదరు వ్యాపారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి బల్క్ లీటర్ బీ రుకు రూ.28 ఎక్సైజ్ డ్యూటీ, దీనిపై 70శాతం వ్యాట్ ట్యాక్స్ అంటే రూ.20 మొత్తం కలిపి రూ.48ని రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాలి. అనుమతి తీసుకున్న శ్లాబ్ మేరకు బీరు విక్రయించినా, విక్రయించకపోయినా ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ ట్యాక్స్ మాత్రం చెల్లించాల్సిందే.వ్యాట్, ఎక్సైజ్ డ్యూటీ గుదిబండజూబ్లీహిల్స్ ప్రాంతంలోని ఓ మైక్రోబ్రూవరీలో 500 బల్క్ లీటర్ల బీరు ఉత్పత్తి, విక్రయానికి గతంలో అనుమతి తీసుకున్నారు. కానీ ఇక్కడ 100 బల్క్ లీటర్లకు మించి ఏ ఒక్కరోజూ అమ్ముడుపోలేదు. కానీ ఆ వ్యాపారి మాత్రం రోజుకు 500 బల్క్ లీటర్లకు ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ చెల్లించాల్సి వచ్చింది. 500 లీటర్ల మేర రోజుకు రూ.24,000 చొప్పున నెలకు రూ.7.20 లక్షలను ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ రూపంలో చెల్లించాల్సి వచ్చింది. దీంతో వ్యాపారం దివాలా తీసిందని, ప్రస్తుతం మిషనరీ, లైసెన్స్ అతి తక్కువ ధరకు విక్రయించినట్టు ఆ బ్రూవరీ వాటాదారుడు నమస్తే తెలంగాణకు వివరించారు. ఈ దెబ్బతో హైదరాబాద్లోని 18 మైక్రోబ్రూవరీల్లో ఒకటి, రెండు మాత్రమే లాభాల్లో ఉండగా, మిగతావన్నీ నష్టాల్లో ఉన్నాయని తేలింది. ధనవంతులకే ఈ వ్యాపారం సరిపోతుందని వివరించారు. ఔత్సాహికులు వ్యాపారంలోకి వచ్చే ముందు ఒకటికి రెండుసార్లు వివరాలు తెలుసుకొని వ్యాపారంలోకి దిగాలని పలువురు సూచిస్తున్నారు

## శ్రీశైలం జలాశయానికి తగ్గుతున్న వరద.. రెండు గేట్లు మూసివేత



వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతుంది. శ్రీశైలం : వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శ్రీశైలం జలాశయానిక వరద ప్రవాహం క్రమంగా తగ్గుతుంది. జూరాల) , సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద తగ్గడంతో శ్రీశైలం ప్రాజెక్టు రెండు గేట్లను మూసివేశారు. ప్రస్తుతం ఒక గేటు ద్వారా నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు. ఈ జలాశయానికి 1,35,511 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తుండగా 1,23,897 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు , ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు , కూడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,012 క్యూసెక్కుల నీటిని, ఒక స్పిల్వే గేటును 10 అడుగులు ఎత్తి 27,570 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883.90 అడుగుల వరకు నీరు ఉంది. ప్రస్తుత నీటి నిల్వ 209.15 టీఎంసీలకు ప్రస్తుతం 215.80 టీఎంసీల నీరు నిల్వ ఉందని సంబంధిత అధికారులు వెల్లడించారు

# కేసీఆర్తో సుభిక్షం..కాంగ్రెస్తో దుర్భిక్షం



'కేసీఆర్ పదేండ్ల పాలనలో సుభిక్షంగా విలసిల్లిన తెలంగాణ.. కాంగ్రెస్ 20 నెలల పాలనలో అస్తవ్యస్తమైంది. నాడు అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచింది. 'కేసీఆర్ పదేండ్ల పాలనలో సుభిక్షంగా విలసిల్లిన తెలంగాణ.. కాంగ్రెస్ 20 నెలల పాలనలో అస్తవ్యస్తమైంది. నాడు అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచింది. కానీ, హస్తం పార్టీ అసమర్థ విధానాలతో రాష్ట్రంలో నేడు దుర్భిక్షం నెలకొన్నది' అని మాజీ మంత్రి హరీశ్రావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ఎన్నారై యూకే బీఆర్ఎస్ సెల్ ఆధ్వర్యంలో లండన్లో నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సమైక్య పాలనలో తెలంగాణ పరిస్థితులు, కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ.. 14 ఏండ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణ.. కేసీఆర్ పదేండ్ల పాలనలో అనేక అద్భుతాలు సృష్టించిందని ఉద్ఘాటించారు. తలసరి ఆదాయంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, తలసరి విద్యుత్తు వినియోగంలోనూ రికార్డు సృష్టించిందని చెప్పారు. జీఎస్డీపీ అభివృద్ధిలో తెలంగాణకు దరిదాపుల ఏ రాష్ట్రం కూడా లేదనే విషయాన్ని గుర్తుచేశారు.ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరుమ్యానిఫెస్టోలో చెప్పిన పథకాలతోపాటు చెప్పని వాటిని సైతం అమలుచేసిన గొప్ప నేత కేసీఆర్ అని హరీశ్రావు ప్రశంసించారు. ఇంటింటికీ నల్లానీరు ఇవ్వకుంటే ఓట్లడగనని చెప్పి.. ఆచరణలో చేసి చూపిన ఘనత కేసీఆర్కే దక్కిందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ స్ఫూర్తితో కేంద్రం ప్రారంభించిన సర్దార్ సరోవర్ ప్రాజెక్టు పదేండ్లయినా పూర్తికాలేదని.. హర్ ఘర్ జల్ కల సాకారంకాలేదని ఉదహరించారు.ఏడాదిలోనే 24 గంటల కరెంట్ఉమ్మడి రాష్ట్రంలో ఎండాకాలం వచ్చిందంటే హైదరాబాద్లో పరిశ్రమలకు పవర్ హాలిడేలు ఇచ్చేవారని హరీశ్రావు గుర్తుచేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 24 గంటల కరెంట్ ఇచ్చి శాపనార్థాలు పెట్టిన అనాటి సీమాంధ్ర నేతల నోర్లు మూయించారని పేర్కొన్నారు. 'ఆయన ఉదయం నిద్రలేచిన వెంటనే పవర్పై సమీక్షించే వారు. విద్యుత్తు కొనుగోలు టైమ్ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ పురోగతిని తెలుసుకొనేవారు. అంకితభావం, అకుంఠిత దీక్షతో పనిచేయడంతోనే తెలంగాణ అన్ని రంగాల్లో పురోగమించింది..' అని గుర్తుచేశారు.దేశం దృష్టిని ఆకర్షించిన మిషన్ కాకతీయసమైక్య రాష్ట్రంలో విధ్వంసానికి గురైన చెరువులను మరమ్మత్తు చేసుకొనే సంకల్పంతో మిషన్ కాకతీయ పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారని హరీశ్రావు చెప్పారు. ఈ స్కీం కింద 30 వేల చెరువులను పునరుద్ధరించి ఆయకట్టు భూములకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. భూగర్భ జలాలు సైతం పెరగడంతో అన్నదాతకు సాగు గోస తప్పిందని చెప్పారు.భవిష్యత్తు తరాల కోసం హరితహారందేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా చేయనివిధంగా కేసీఆర్ ముందుచూపుతో తెలంగాణకు హరితహారం పథకాన్ని ప్రారంభించారని హరీశ్రావు చెప్పారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఏకంగా 7.7% గ్రీన్కవర్ను పెంచి దేశంలోనే తెలంగాణను నంబర్వన్గా నిలిపిన ఘనత కేసీఆర్కే దక్కిందని చెప్పారు. ప్రభుత్వ దవాఖానల్లో సకల సౌకర్యాలు కల్పించి ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు.ఆశ పెట్టి గోసపెడుతున్న కాంగ్రెస్అధికారం కోసం అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పాలన చేతగాక ప్రజలను అరిగోస పెడుతున్నదని హరీశ్రావు మండిపడ్డారు. అద్భుతాలు చేస్తామని చెప్పి అవినీతి పాలన తెచ్చారని ధ్వజమెత్తారు. పంచాయతీ కార్యదర్శుల బాధలు చూస్తేనే కాంగ్రెస్ గొప్పదనం తెలిసిపోతుందని ఎద్దేవా చేశారు. 'ఒకరోజూ నా దగ్గరికి పంచాయతీ కార్యదర్శులు వచ్చి అష్టకష్టాలు పడుతున్నామని, బిల్లులు రాక అప్పుల పాలమయ్యామని, ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంలో మీకు ఉద్యోగాలెవరిచ్చారు? చెక్ పవర్ ఎవరిచ్చారు? అని అడిగితే కేసీఆర్ అని..ఒకేసారి 10,000 మందికి జాబ్‌లు ఇచ్చారని చెప్పారు. మరి ఎందుకు ఓడించారని ప్రశ్నిస్తే, తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ గవర్నమెంట్ వచ్చింది. బాగానే చేశారు.. కానీ, వాళ్లు(కాంగ్రెస్) ఇంకా బాగా చేస్తరని నమ్మినం.. కానీ ఇప్పుడు పాలేవో నీళ్లేవో తెలుస్తున్నది.. పొరపాటు చేశామని చెప్పిన్రు' అని హరీశ్రావు వివరించారు. 'రాష్ట్రం రాకముందు ఆంధ్రాలో ఎకరం అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు కొనుక్కొనే పరిస్థితి ఉండేది. కేసీఆర్ వచ్చిన తర్వాత రివర్స్ అయింది. కానీ, మళ్లీ కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత పరిస్థితులు తారుమారయ్యాయి. సమైక్య పాలనలోని పరిస్థితులు కనిపిస్తున్నాయి..ఎకరానికి రూ.10 లక్షలు కూడా పలకడం లేదు' అని పేర్కొన్నారు. పాలకుడికి పాజిటివ్ నీరందించాలని డిమాండ్ చేశారు.రైతుబంధుతో సాగులో సమూల మార్పులుదేశానికి అన్నంపెట్టే రైతుల అభ్యున్నతిని కాంక్షించి కేసీఆర్ రైతుబంధును తెచ్చారని హరీశ్రావు వివరించారు. ఏటా ఎకరాకు రూ.10 వేల ఇన్‌పుట్ సబ్సిడీ, 24 గంటల ఫ్రీ కరెంట్తో సాగు సుసంపన్నమైందని, రైతుల జీవితాలు బాగుపడ్డాయని చెప్పారు. 2014కు ముందు రాష్ట్రంలో ఎకరాకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల ధర మాత్రమే పలికేదని, కానీ ప్రస్తుతం తెలంగాణలో మారుమూల ప్రాంతాల్లోనూ ఎకరాకు రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షలకు తక్కువలేదని వెల్లడించారు. రైతుబంధును కేంద్రం కాపీ కొట్టి పీఎం కిసాన్‌యోజనను ప్రారంభించిందని తెలిపారు.మీట్ అండ్ గ్రీట్ విత్ హరీశ్‌కు భారీ స్పందనఎన్నారై బీఆర్ఎస్ యూకే సెల్ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, ముఖ్య నేతలు రవిప్రదీప్, సురేశ్ గోపతి ఆధ్వర్యంలో వెస్ట్ లండన్‌లో శుక్రవారం నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్ విత్ హరీశ్‌రావు'కు విశేష స్పందన లభించింది. వేలాదిమంది హరీశ్‌రావు అభిమానులు, తెలంగాణవాదులు తరలివచ్చారు. ముచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హరీశ్‌రావు రాజకీయ ప్రస్థానంపై రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ యూకే బాధ్యులు సీక చంద్రశేఖర్‌గౌడ్, హరిగౌడ్ నవాపేట్, సత్యమూర్తి చిలుముల, రవికుమార్ రేటినేని, అశోక్‌గౌడ్ దూసరి, రత్నాకర్ కడుదుల, గణేశ్ కుప్పాల, శ్రీకాంత్ జెల్ల, దొంతుల వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ వీర, మధుసూదన్‌రెడ్డి, మల్లారెడ్డి, అబూ జాఫర్, సురేశ్ బుడగం, సత్యపాల్‌రెడ్డి, రమేశ్ ఇస్సంపల్లి, శ్రీధర్‌రావు, నవీన్ మాదిరెడ్డి, ప్రశాంత్‌రావు కటికనేని, రామకృష్ణ కలకుంట్ల, ప్రశాంత్ మామిడాల, అంజన్‌రావు, తరుణ్, పవన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పార్టీ అధినేత కేసీఆర్తో హరీశ్ రావు భేటీ

**ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో సమావేశమైన ఎమ్మెల్యే**

**హాజరైన కేటీఆర్, పలువురు పార్టీ ప్రముఖులు**

**కవిత రాజీనామా సహా వివిధ అంశాలపై చర్చ**



బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుతో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు పార్టీ అధినేతను కలిశారు. అప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు.ఇటీవల అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరం ప్రాజెక్టుపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం వంటి అంశాలపై వీరు చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల హరీశ్ రావుపై కవిత సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే.తనపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తన రాజకీయ జీవితం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకంలాంటిదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

# భారత న్యాయ వ్యవస్థలో సరికొత్త ప్రయోగం

**రంగంలోకి దిగుతున్న 'రోబో జడ్జిలు'!**

**న్యాయ వ్యవస్థలోకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రవేశం**

**చిన్న నేరాలు, భూ వివాదాల్లో వేగంగా తీర్పులు ఇచ్చేందుకు సన్నాహాలు**

**జడ్జిలకు విదేశాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**కోట్లలో పేరుకుపోయిన కేసుల భారం తగ్గించడమే ప్రధాన లక్ష్యం**



దేశంలోని న్యాయ వ్యవస్థలో పేరుకుపోయిన కోట్ల కొద్దీ కేసులకు పరిష్కారం చూపే దిశగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. చిన్నపాటి నేరాలు, భూ వివాదాలు వంటి సాధారణ కేసుల్లో తీర్పులను వేగవంతం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ప్రవేశపెట్టనుంది. 'రోబో జడ్జిలు'గా పిలుస్తున్న ఈ కొత్త విధానం, భారత న్యాయ వ్యవస్థ రూపురేఖలనే మార్చే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**ఏమిటీ 'రోబో జడ్జి' విధానం?**

'రోబో జడ్జి' అంటే న్యాయమూర్తి స్థానంలో ఒక రోబో కూర్చుని తీర్పులు చెప్పడం కాదు. కేసులకు సంబంధించిన సమాచారం, పాత రికార్డులు, గతంలో వెలువడిన తీర్పులు వంటి వాటిని ఏఐ టెక్నాలజీ వేగంగా విశ్లేషిస్తుంది. ఈ సమాచారం ఆధారంగా న్యాయమూర్తులు త్వరితగతిన ఒక నిర్ణయానికి రావడానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా ట్రాఫిక్ ఉల్లంఘనలు, చిన్నపాటి దొంగతనాలు, భూ తగాదాలు వంటి కేసుల విచారణలో ఈ విధానాన్ని ఉపయోగించనున్నారు. దీని ప్రధాన ఉద్దేశం మానవ న్యాయమూర్తులను తొలగించడం కాదు, వారికి సహాయకారిగా ఉంటూ న్యాయ ప్రక్రియను వేగవంతం చేయడమే.

**విదేశాల్లో జడ్జిలకు ప్రత్యేక శిక్షణ**

ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. జిల్లా, సెషన్స్ కోర్టుల న్యాయమూర్తులకు ఏఐ వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు బృందాలుగా సుమారు 70 నుంచి 80 మంది ఐసీటీ (సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ) అధికారులు, న్యాయమూర్తులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఎస్టోనియా, చైనా వంటి దేశాల్లో విజయవంతమైన ఏఐ నమూనాలను అధ్యయనం చేసి, మన దేశ న్యాయ వ్యవస్థకు అనుగుణంగా ఒక స్వదేశీ వ్యవస్థను నిర్మించడం ఈ శిక్షణ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ) పర్యవేక్షిస్తోంది.

**ఈ సంస్కరణ అవసరమా?**

ప్రస్తుతం దేశంలోని దిగువ కోర్టుల్లో సుమారు 3.6 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ భారాన్ని తగ్గించేందుకు ఏఐ టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. పైలట్ ప్రాజెక్టులు చేపట్టిన ఢిల్లీ, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో కేసుల విచారణ సమయం 30 శాతం వరకు మెరుగుపడినట్లు న్యాయశాఖ అధ్యయనంలో తేలింది. అదేవిధంగా, ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థలు వాడిన కోర్టుల్లో రెండేళ్లలో పెండింగ్ కేసులు 15-20 శాతం తగ్గినట్టు నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ) నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచం టెక్నాలజీ వైపు పరుగులు పెడుతున్నప్పుడు మనం వెనుకబడి ఉండలేమని, న్యాయ వ్యవస్థలో ఏఐ ప్రవేశం అనివార్యమని ఓ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో 'రోబో జడ్జి' అనేది కేవలం ఒక ఆలోచనగా కాకుండా, భారత న్యాయస్థానాల్లో వాస్తవరూపం దాల్చనుంది.

# మార్కెట్ లో కల్తీ పండ్లు, కూరగాయలను ఇలా గుర్తించండి..?



ప్రస్తుతం మార్కెట్‌లో కల్తీ లేకుండా ఏదైనా లభించడం చాలా కష్టంగా మారింది. పండ్లు, కూరగాయల్లో కూడా కల్తీ మొదలైంది. మార్కెట్‌లో లభించే పండ్లు, కూరగాయలను పండించడానికి.. వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. ఈ రసాయనాలు నిండిన కూరగాయలు రుచిగా ఉండవు. అలాగే ఆరోగ్యానికి కూడా మంచివి కావు. అయితే కూరగాయలు కొనుగోలు చేసేటప్పుడు అవి స్వచ్ఛమైనవా..? కాదా .? ఎలా గుర్తించడానికి ఈ చిట్కాలు పాటించండి.

మచ్చలు ఉన్న కూరగాయలను కొనవద్దు....

కూరగాయలను పండించడానికి వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. కూరగాయలు పండించడానికి రసాయనాలు వాడితే వాటిపై కొన్ని మరకలు పడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల, మచ్చలు ఉన్న కూరగాయలను కొనడం మానుకోవాలి.

పండ్లను గోరుతో గిల్లడం...

కూరగాయ లోపలోకి మీ గోళ్లను తేలికగా గుచ్చండి. కూరగాయలు తాజాగా ఉంటే, గోరు సులభంగా లోపలికి వెళుతుంది. అయితే కూరగాయలు పాతవి లేదా రసాయనంతో నిండి ఉంటే గోరు లోపలికి వెళ్లదు.

వాసన ద్వారా....

తాజా, స్వచ్ఛమైన కూరగాయలను గుర్తించడానికి ఉత్తమ మార్గం వాసన. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, పండ్ల వాసన బలంగా ఉంటుంది. రసాయనాలు కలిగిన పండ్లు, కూరగాయల వాసన భిన్నంగా లేదా వాసన లేకుండా ఉంటాయి.

ఇలా కూరగాయల రంగును....

కూరగాయలు తాజాగా కనిపించేందుకు మార్కెట్‌లో వస్తున్న కూరగాయలకు పారాఫిన్ హైడ్రోకార్బన్ రసాయనాలు కలిపి కల్తీ రంగులు వేస్తున్నారు. కూరగాయలు లేదా పండ్లలో కృత్రిమ రంగును గుర్తించడానికి, కాటన్ గుడ్డను కొద్దిగా తేమ చేసి, కూరగాయలు, పండ్లపై రుద్దండి. కూరగాయలు, పండ్లలో కల్తీ రంగు ఉంటే ఆ గుడ్డకు అంటుకుంటుంది. ఈ కథనం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే ఇచ్చినది. ఆరోగ్య సమస్యల నివారణకు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

## రోజూ రెండు వేప ఆకులను తీసుకుంటే

# ఈ వ్యాధులు పేరు లేకుండా పోతాయి!

వేప ఆకుల ప్రయోజనాలు: వేప చాలా ఆరోగ్యకరమైనది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే రసాయనాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, వేప ఆకులను నమలడం ద్వారా జీర్ణవ్యవస్థలోని బ్యాక్టీరియాను నయం చేయగల సామర్థ్యం ఉంది, వేప ఆకులను 1 నెల పాటు నమలడం వల్ల శరీరంలో ఎలాంటి మార్పులు సంభవిస్తాయో వివరంగా చూద్దాం.

**రక్తం శుద్ధి అవుతుంది.....**

వేప ఆకులుఇది యాంటీమైక్రోబయల్ మరియు రక్తాన్ని శుద్ధి చేసే లక్షణాలను కలిగి ఉంది, ఇది దాదాపు 140 క్రియాశీల సమ్మేళనాలను కలిగి ఉంటుంది మరియు శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది.

**చర్మ కాంతిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల చర్మం మెరుస్తుంది. వేప ఆకుల్లో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. ఇది చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది, ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది, దాని ప్రభావం చర్మంపై కనిపిస్తుంది.

**రోగ నిరోధక శక్తిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల శరీరంలోని బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పండులో రెండు వెల్లుల్లి రెబ్బలు మిక్స్ చేసి మధ్యాహ్నం పూట తింటే బ్లడ్ షుగర్ మామూలే!

**సంక్రమణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది:**

వేప ఆకులుయాంటీ బాక్టీరియల్మరియు యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది.



**బరువు తగ్గడం :**

వేప ఆకులను నిరంతరం నమలడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడం ద్వారా ఇది నిర్విషీకరణ గుణాలను కలిగి ఉండి త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**బ్లడ్ షుగర్ నియంత్రణ:**

వేప ఆకులను చాలా రోజుల పాటు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని చాలా వరకు నియంత్రిస్తుంది.

**తినడానికి సరైన మార్గం:**

ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడానికి ప్రయత్నించండి.

# యూరిక్ యాసిడ్ ప్యూరిన్ ను తొలగించే తమలపాకు!



తమలపాకులను ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారనే విషయం తెలిసిందే. తమలపాకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. తమలపాకులను పూజలో, అనేక వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. తమలపాకు యూరిక్ యాసిడ్ రోగులకు కూడా మేలు చేస్తుంది. తమలపాకుతో యూరిక్ యాసిడ్ సమస్యను గణనీయంగా నియంత్రించవచ్చు. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న రోగి తమలపాకును ఎలా ఉపయోగించాలో, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం?

**యూరిక్ యాసిడ్‌లో తమలపాకును ఎలా ఉపయోగించాలి?**

యూరిక్ యాసిడ్ రోగులు తమలపాకులను మరిగించి తాగవచ్చు. దీని కోసం, సుమారు 2 కప్పుల నీటిని తీసుకుని, అందులో 2-4 తాజా తమలపాకులను జోడించండి. ఇప్పుడు దీన్ని మరిగించి, నీరు సగం కాగానే వడగట్టి తాగాలి.

కావాలంటే తమలపాకులను మెత్తగా నూరి దాని రసం తీసి అరకప్పు గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగాలి. దీని వల్ల మీరు చాలా ప్రయోజనం పొందుతారు. అలాగే తమలపాకులను కడిగి తమలపాకులాగా నమిలి తినవచ్చు. దీనితో, ఆకులోని రసం శరీరంలోకి ప్రవేశిస్తుంది.

**తమలపాకులు తినడం వల్ల కలిగే లాభాలు?**

యూరిక్ యాసిడ్‌ను నియంత్రించండి- మీ కిడ్నీలను మెరుగుపరిచే మూలకాలు తమలపాకులలో కనిపిస్తాయి. ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరం నుండి యూరిక్ ఆమ్లాన్ని తొలగిస్తుంది. ఇవి సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తాయి, ఇవి మూత్రం ద్వారా శరీరంలో పేరుకుపోయిన యూరిక్ యాసిడ్‌ను కూడా తొలగిస్తాయి.

వాపును తగ్గిస్తుంది - తమలపాకులు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. తమలపాకులలో పాలీఫెనాల్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉండే అనేక బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి. దీంతో వాపు సమస్య తగ్గుతుంది. శరీరంలో మంట పెరగడం వల్ల, యూరిక్ యాసిడ్ పెరిగే ప్రమాదం కూడా పెరుగుతుంది. తమలపాకుతో కీళ్లనొప్పులు కూడా తగ్గుతాయి.


విటమిన్ ఎ, సి సమృద్ధిగా - విటమిన్ ఎ, విటమిన్ సి తమలపాకులలో లభిస్తాయి. ఇది కాకుండా, యాంటీ ఆక్సిడెంట్లు తమలపాకులలో కూడా కనిపిస్తాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. తమలపాకులను తీసుకోవడం వల్ల శరీర కణాలకు నష్టం జరగకుండా చేస్తుంది. యూరిక్ యాసిడ్ తగ్గిస్తుంది.

జీర్ణక్రియ, జీవక్రియను బలపరుస్తుంది - తమలపాకులను ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి, జీవక్రియను వేగవంతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఆహారం శరీరానికి సరిగ్గా శోషించబడుతుంది. ఈ లక్షణాలన్నీ యూరిక్ యాసిడ్ నియంత్రణలో కూడా సహాయపడతాయి.

## కిడ్నీ సమస్య ఉన్నవాళ్లు

# ఈ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి..

కిడ్నీలు మన శరీరంలో ఎంతో ముఖ్యమైన అవయవం. ఇవి రక్తంలోంచి వ్యర్థాలను, విషతుల్యాలను వడపోస్తాయి. మూత్రం రూపంలో వ్యర్థాలను, టాక్సిన్స్‌ను బయటకు వెళ్లగొడతాయి.దఅంతేకాదు, మన శరీరంలో యాసిడ్స్, బేస్‌లను స్థాయిలను నియంత్రిస్తాయి. ఇవి రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతాయి. ఎర్రరక్త కణాల ఉత్పత్తిని పెంచే హార్మోన్లనూ కిడ్నీలు తయారు చేస్తాయి. ఎముకలు బలంగా ఉండేలా సహాయపడతాయి. వాటిని సంరక్షించుకోవాలి.




కానీ ఏదో రకంగా కిడ్నీ సమస్యలు వచ్చినప్పుడు కొన్ని ఆహార పదార్థాలు అస్సలు తినొద్దు. వాటిలో సోడియం అధికంగా ఉండే ఆహారాలు, ప్రాసెస్ చేసిన మాంసాలు, కార్బోనేటేడ్ పానీయాలు, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు తీసుకోకూడదు. అరటిపండు- అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. కాబట్టి కిడ్నీ రోగులు దీనికి దూరంగా ఉండాలి. కెఫిన్- ఇది కాకుండా కిడ్నీ రోగులు కూడా కెఫిన్‌కు దూరంగా ఉండాలి. శరీరంలో కెఫిన్ ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. దీని వల్ల అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తపోటు పెరిగినప్పుడు, మూత్రపిండాలపై ఒత్తిడి పడుతుంది. అధిక ప్రోటీన్ ఆహారం వాస్తవానికి ప్రోటీన్ మన ఆరోగ్యానికి ముఖ్యమైనది, కానీ అది చాలా ఎక్కువ మన మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. ప్రోటీన్లు ఎక్కువగా తినడం వల్ల కిడ్నీపై ఒత్తిడి పడుతుంది. పప్పులు , ఇతర అధిక ప్రోటీన్ల ఆహారాలను పరిమిత పరిమాణంలో మాత్రమే తినండి. ఊరగాయలు- కిడ్నీ రోగులు పొరపాటున కూడా పచ్చళ్లు తినకూడదు. ఊరగాయలలో సోడియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు కిడ్నీ వ్యాధిగ్రస్తులైతే, ఈ అలవాటను మాత్రం నివారించండి.

## భూమిని తాకనున్న భారీ ఉల్క..

# యుగాంతమే అంటున్న ఇస్రో

ఓ భారీ ఉల్క భూమిని తాకనుంది. అదే జరిగితే యుగాంతమే అని ఇస్రో చీఫ్ సోమనాథన్ అంటున్నారు. 2029 ఏప్రిల్ 13న ఒకసారి.. ఆ తర్వాత 2036లో మరోసారి అతి భారీ ఉల్క భూమిని తాకనుందట. ఈ రెండింటిలో ఏది సంభవించినా యుగాంతం జరిగే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. సైబీరియాలోని తుంగుస్కా ప్రాంతంలో 1908లో ఓసారి భారీ ఉల్క పడింది. ఆ సమయంలో 2,200 చదరపు అడుగుల అడవి మొత్తం అంతరించిపోయింది. 8 కోట్ల వృక్షాలు కుప్పకూలిపోయాయి. 2029, 2036లో పడబోయే ఉల్క సైజు 370 మీటర్లు ఉంటుందట. ఉల్క సైజు 10 కిలోమీటర్లు కానీ లేదా అంత కంటే ఎక్కువ సైజు ఉన్నవి భూమికి తాకితే యుగాంతం జరిగే అవకాశాలు చాలా ఎక్కువట. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్పేస్ కేంద్రాలు ఇలాంటి ఉల్కల నుంచి భూగ్రహాన్ని కాపాడేందుకు పరిశోధనలు చేపడుతున్నాయి. వీటికి ఇస్రో కూడా తన వంతు సాయం చేస్తోంది. ఇలాంటి ఉల్కలు భూమిని తగలడం అరుదైనప్పటికీ విధ్వంసం మాత్రం ఘోరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఉల్కలను ముందే పసిగట్టే టెక్నాలజీని రూపొందిస్తున్నారు.



# పొట్ట రాకూడదా? పొట్టు తియ్యద్దు మరి!

పొట్టు తీయని ధాన్యాల (హోల్ గ్రేయిన్స్)లో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయన్నది తెలిసిందే. ఈ పొట్టు కారణంగానే అవి చాలా నెమ్మదిగా జీర్ణమవుతుంటాయి. అందుకే వాటిల్లోంచి వచ్చే కార్బోహైడ్రేట్లు రక్తంలో నెమ్మదిగా కలుస్తుంటాయి. ఫలితంగా ఒంట్లోకి విడుదలయ్యే చక్కెర మోతాదులూ ఆలస్యమవుతాయి. పొట్టుతీయని వరి విషయంలో ముడి బియ్యం మాదిరిగానే పొట్టు తీయని ఓట్స్, గోధుమ, బార్లీ వంటి వాటిని అలాగే తీసుకోవడం వల్ల పొట్టుతీసిన వాటితో పోలిస్తే తక్కువగా బరువు పెరుగుతారని, అందువల్ల ఇన్సులిన్ విడుదల యంత్రాంగం కూడా నియంత్రితంగా పనిచేస్తూ పూర్తిస్థాయి ఆరోగ్యకరంగా ఉంటుందంటున్నారు పరిశోధకులు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్'లో ప్రచురితమైంది. ఇలా తినడం వల్ల ఊబకాయం తగ్గడంతో పాటు స్థూలకాయంతో వచ్చే అనేక అనర్థాలనూ తగ్గించుకోవచ్చన్నది పరిశోధకుల మాట.



## అందం కోసం బ్యూటీ పార్లర్స్ కే వెళ్లాలా ఏంటి..?


# అవిసె గింజలతో కూడా సాధ్యం..!

అవిసె గింజలు చాలా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్లే ప్రతి ఇంట్లో వీటిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. వీటిలో ఉండే ఓమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ అందాన్ని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. అవిసె గింజలను మూడు నుంచి నాలుగు గంటలు నీటిలో నానబెట్టి అనంతరం పేస్ట్ లాగా తయారు చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేయడంతో ముఖం అండ్ మెడ అందంగా తయారవుతుంది. అవిస గింజల పేస్ట్ ను లేదా జల్ ను తరచూ మీ చర్మంపై రాసుకోవడం ద్వారా చర్మం బిగుతుగా మారుతుంది. అదేవిధంగా నిత్యం యవ్వనంగా ఉండవచ్చు. అవిస గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి అనంతరం రోజ్ వాటర్ లో కలిపి ఫేస్ ప్యాక్ వేసుకోవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం ద్వారా మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. బయట చర్మంతో పాటు లోపలి చర్మం ఆరోగ్యంగా ఉంటేనే ముఖంపై సహజమైన మెరుపు కనిపిస్తుంది. అవిసె గింజల పొడిని ఒక గుడ్డు తెల్ల సోనాలో కలిపి ఫేస్ ప్యాక్ గా ఉపయోగిస్తే చర్మం లోపల నుంచి ఆరోగ్యంగా మారుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అదేవిధంగా అవిస గింజల నూనెను ఉపయోగించడంతో మీ జుట్టు బలంగా మారుతుంది కూడా. అదేవిధంగా మెరిసే కురుల కోసం ఈ నూనెను తలచు ఉపయోగించవచ్చు. అవిసె గింజలతో తయారు చేసిన హెయిర్ జెల్ తో జుట్టు కుదుళ్ళు బలంగా తయారవుతాయి. జుట్టు ఒత్తుగా కూడా పెరుగుతుంది. ఇక పచ్చి అవిసె గింజలు రోజు తినడం ద్వారా మీ జుట్టు ఆరోగ్యంగా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఈ గుణాలు మన జుట్టుకి అండ్ శరీరానికి బాగా తోడ్పడతాయి. అవిస గింజలతో చేసే హెయిర్ ప్యాక్ చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల అవిసె గింజలను పొడి చేసుకుని అందులో 1/2 కప్పు పెరుగు అండ్ నాలుగు చుక్కల నూనె వేసుకుని మీ జుట్టుకు పట్టిస్తే మీ జుట్టు మృదువుగా అండ్ చుండ్రు పోతుంది కూడా. ఇన్ని ఉపయోగాలున్న అవిస గింజలను ప్రతి రోజు కాకపోయినా వారానికి రెండు రోజులు మీ మొఖానికి అండ్ హెయిర్ కి అప్లై చేసి ఈ అద్భుతమైన బెనిఫిట్స్ ని మీ సొంతం చేసుకోండి.



# కొత్త సిమ్ కార్డ్ రూల్స్!..

ఒకే పేరుతో అనేక సిమ్ కార్డులను తీసుకోవడం వల్ల ఇప్పుడు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. టెలికామ్ చట్టంలో పేర్కొన్నదానికంటే కూడా ఎక్కువ సిమ్ కార్డులను తీసుకుంటే భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. పదేపదే నిబంధనను ఉల్లంఘిస్తే జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుంది. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవచ్చు. ఒక పేరు మీద ఎన్ని సిమ్ కార్డులున్నాయని ఎలా తెలుసుకోవాలి అనే వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవాలి అనే అంశం, వారు ఎక్కడ సిమ్ కార్డు తీసుకుంటున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అయితే సాధారణంగా ఒక వ్యక్తి తొమ్మిది సిమ్ కార్డులను తీసుకోవచ్చు. అయితే జమ్మూ & కాశ్మీర్, అస్సాం, ఈశాన్య లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియాలలో అయితే ఒక వ్యక్తి ఆరు సిమ్ కార్డులను మాత్రమే తీసుకోవాలి. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను అమలులోకి తెచ్చింది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను ఉల్లంఘించి.. నిర్ణయించిన సంఖ్యకంటే ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే వారికి జరిమానా విధించే అవకాశం ఉంది. ఆ తరువాత మళ్ళీ ఈ రూల్ అతిక్రమిస్తే మొదటిసారి నేరానికి రూ. 50000 వరకు జరిమానా విధిస్తారు. ఆ తరువాత మళ్ళీ రిపీట్ అయితే.. రూ. 2 లక్షల జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలుపాలయ్యే అవకాశం కూడా ఉంది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ప్రకారం.. మోసం, చీటింగ్ చేయడానికి సిమ్ కార్డ్‌లను ఉపయోగిస్తే, అటువంటి వారికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 50000 జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష, జరిమానా రెండూ పడే అవకాశం ఉంది. ఒక వ్యక్తి పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయని తెలుసుకోవడానికి ప్రభుత్వం 'సంచార్ సాథీ' అనే ప్రత్యేక పోర్టల్‌ని ప్రవేశపెట్టింది. ఇందులో మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డ్‌లు రిజిస్టర్ అయ్యాయో చాలా సులభంగా చెక్ చేసుకోవచ్చు.



# కరూర్ వైశ్యాబ్యాంక్ వడ్డీరేట్ల తగ్గింపు




కరూర్ వైశ్యా బ్యాంక్ వడ్డీరేట్లను 10 బేసిస్ పాయింట్లు తగ్గించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్–బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని 10 బేసిస్ పాయింట్లు లేదా 0.10 శాతం కోత పెట్టింది. కరూర్ వైశ్యా బ్యాంక్ వడ్డీరేట్లను 10 బేసిస్ పాయింట్లు తగ్గించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్–బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని 10 బేసిస్ పాయింట్లు లేదా 0.10 శాతం కోత పెట్టింది. ఈ తగ్గింపు అన్ని కాలపరిమితులతో కూడిన రుణాలకు వర్తించనున్నదని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో అత్యధికంగా తీసుకునే వాహన, వ్యక్తిగత ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్ 9.45 శాతానికి దిగొచ్చింది.అంతకుముందు ఇది 9.55 శాతంగా ఉన్నది. నెల, మూడు, ఆరు నెలల కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటు 9.30 శాతం నుంచి 9.45 శాతం మధ్యలోకి దిగొచ్చింది. అలాగే ఒక్కరోజు రుణాలపై వడ్డీరేటు 9.25 శాతం నుంచి 9.15 శాతానికి దించింది. ఈ వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచి అమలులోకి రానున్నాయి

# టాటా ప్యాసింజర్ వాహనాలు చౌక టాటా



మోటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల చివర్లో జీఎస్టీ తగ్గనున్న నేపథ్యంలో తన ప్యాసింజర్ వాహన ధరలను రూ.1.45 లక్షల వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. కంపెనీకి చెందిన ప్యాసింజర్ వాహన ధరలు రూ.75 వేలు మొదలుకొని రూ.1.45 లక్షల వరకు తగ్గనున్నాయి. రూ.1.45 లక్షల వరకు తగ్గనున్న ధరలున్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: టాటా మోటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల చివర్లో జీఎస్టీ తగ్గనున్న నేపథ్యంలో తన ప్యాసింజర్ వాహన ధరలను రూ.1.45 లక్షల వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. కంపెనీకి చెందిన ప్యాసింజర్ వాహన ధరలు రూ.75 వేలు మొదలుకొని రూ.1.45 లక్షల వరకు తగ్గనున్నాయి. ఈ నిర్ణయం ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నట్టు పేర్కొంది. జీఎస్టీతో తగ్గనున్న భారాన్ని కస్టమర్లకు బదలాయించడంలో భాగంగా వాహన ధరలు దించినట్టు టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన ఎండీ శైలేష్ చంద్ర తెలిపారు. 1,200 సీసీ కంటే తక్కువ సామర్థ్యం కలిగిన పెట్రోల్, ఎల్పీజీ, సీఎన్జీ మాడళ్లపై జీఎస్టీని 18 శాతానికి తగ్గిస్తూ జీఎస్టీ కౌన్సిల్ తాజా నిర్ణయం తీసుకున్నది. అలాగే ఆపై వాహనాలపై 40 శాతం జీఎస్టీని విధించనున్నది.చిన్న కారు టియాగో రూ.75 వేలు తగ్గనుండగా, టిగోర్ రూ.80 వేలు, అల్ట్రోజ్ రూ.1.10 లక్షల వరకు దిగిరానున్నాయికాంప్యాక్ట్ ఎస్యూవీ పంచ్ రూ.85 వేల వరకు దిగిరానుండగా, నెక్సాన్ రూ.1.55 లక్షల వరకు తగ్గనున్నది.మధ్యస్థాయి కర్వ్ మాడల్ రూ.65 వేల వరకు తగ్గనున్నది.ప్రీమియం ఎస్యూవీ హారియర్ రూ.1.4 లక్షలు, సఫారీ మాడల్ రూ.1.45 లక్షల వరకు తగ్గనున్నాయి

# పసిడి పరుగుకు బ్రేక్.. రూ.1,000 తగ్గిన తులం ధరం



ధరలకు బ్రేక్పడింది. వరుసగా ఎనిమిది రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన అతి విలువైన లోహాల ధరల దిద్దుబాటుకు గురయ్యాయి. ధరలకు బ్రేక్పడింది. వరుసగా ఎనిమిది రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన అతి విలువైన లోహాల ధరల దిద్దుబాటుకు గురయ్యాయి. దీంతో న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.1,000 తగ్గి రూ.1,06,070కి దిగొచ్చింది. అంతకుముందు ధర రూ.1,07,070గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర కూడా అంతే స్థాయిలో తగ్గి రూ.1,05,200గా నమోదైనట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది.బంగారంతోపాటు వెండి ధరలు కూడా దిగొచ్చాయి. అధిక ధరల కారణంగా పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో వెండి రూ.500 తగ్గి రూ.1,25,600గా నమోదైంది. వెండి చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,26,100 పలికిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొచ్చాయని బులియన్ ట్రేడర్ వెల్లడించారు. ఔన్స్ గోల్డ్ ధర ఒకేరోజు 39.61 డాలర్లు లేదా 1.10 శాతం తగ్గి 3,539.14 డాలర్లకు పడిపోయింది. బుధవారం రికార్డు స్థాయి 3,578.80 డాలర్లు పలికిన విషయం తెలిసిందే. అలాగే వెండి 40.93 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది

# జీఎస్టీ సంస్కరణలు.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారంలాభాల్లో ముగిదశాయి.జీఎస్టీశ్లాబ్లను మారుతూ జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో మార్కెట్లులాభాల్లో కొనసాగాయి. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ నాలుగు శ్లాబ్ల స్థానంలో ఇకపై రెండు మాత్రమే ఉండనున్నాయి. దేశీయస్టాక్మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. జీఎస్టీ శ్లాబ్లను మారుతూ జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ నాలుగు శ్లాబ్ల స్థానంలో ఇకపై రెండు మాత్రమే ఉండనున్నాయి. ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న 12శాతం, 28శాతం శ్లాబ్లను జీఎస్టీ కౌన్సిల్ తొలగించింది. ఈ క్రమంలో ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలు, జీఎస్టీ సంస్కరణలతో మార్కెట్లు భారీ లాభాల్లో ప్రారంభమయ్యాయి. మదుపరులు లాభాల 81,456.67 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. 80,608.94 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 150.30 పాయింట్ల లాభంతో 80,718.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.25 పాయింట్లు పెరిగి 24,734.30 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్క్యాప్, స్మాల్క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.6 శాతం పతనమయ్యాయి. నిఫ్టీలో ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్సర్వ్, అపోలో హాస్పిటల్స్, నెస్లే ముత్తూట్ ఫైనాన్స్, నువోకో విస్టాస్, కమ్మిన్స్ ఇండియా, ఐషర్ మోటార్స్, నైకా, టీవీఎస్ మోటార్, లెమన్ ట్రీ హోటల్స్, మారికో, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, దాల్మియా భారత్, ఎంఆర్ఎఫ్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండియా సిమెంట్స్, మారుతి సుజుకి, పేటీఎం ఉన్నాయి. యుఎస్ డాలర్తో పోలిస్తే రూపాయి 14 పైసలు తగ్గి 88.16 వద్ద ముగిసింది.

# ఆ మతలబేంటో.. శీతల పానీయాలపై 40 శాతం జీఎస్టీ.

పన్ను నిర్ధారణలో సిత్రాలు! ఇటీవలి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సవరణల్లో కేంద్ర ప్రభుత్వం ఓ సందేశాన్నిచ్చింది. కూల్డ్రింక్స్, ఐస్డ్ టీలు, ఎనర్జీ బేవరేజెస్, ఇతర చక్కెర ఆధారిత శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరమన్నదే అది. ప్రజా ప్రయోజనాల విషయంలో ప్రభుత్వాలు అస్సలు రాజీ పడకూడదు. ముఖ్యంగా ఆరోగ్యపరమైన అంశాల్లో ఎంతమాత్రం తావులేదు.అయితే ఇటీవలి జీఎస్టీ సంస్కరణల్లో మోదీ సర్కారు తీరు చూస్తుంటే ఇందుకు విరుద్ధంగానే నిర్ణయాలు జరిగినట్టు స్పష్టంగా తెలుస్తున్నది. కూల్డ్రింక్స్ సహా ఇతర శీతల పానీయాలను ఆల్కహాల్, పొగాకు వంటి ఆరోగ్యానికి హానికర వస్తూత్పత్తుల జాబితాలో చేర్చి గరిష్ఠంగా 40 శాతం పన్ను విధించారు.మరోవైపు మిఠాయిలపై పన్నును 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీంతో ఆరోగ్య రంగ నిపుణులు విస్తుపోతున్నారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధతోనే పన్నుల నిర్ధారణ జరిగితే ఎందుకీ తేడాలు? అని ప్రశ్నిస్తున్నారు ఇటీవలి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సవరణల్లో కేంద్ర ప్రభుత్వం ఓ సందేశాన్నిచ్చింది. కూల్డ్రింక్స్, ఐస్డ్ టీలు, ఎనర్జీ బేవరేజెస్, ఇతర చక్కెర ఆధారిత శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరమన్నదే అది. అందుకే గరిష్ఠంగా 40 శాతం పన్ను వేసింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో షుగర్ అనేది కేవలం ఆహారం మాత్రమే కాదు.. ప్రజల ఆరోగ్యం కూడా. కాబట్టి ఈ పన్ను భారం సరైనదేననుకోవచ్చు. అయితే గులాబ్ జామూన్, కాజూ కట్లీ, రసగుల్లా, హల్వా తదితర మిఠాయిలపై పన్నును 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. మరి ఇదేం లెక్క అన్నదే ఇప్పుడు అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. చక్కెర వినియోగం ఆరోగ్యానికి హానికరమే అని జీఎస్టీ కౌన్సిల్ భావించినప్పుడు.. కోలాలు, కూల్డ్రింక్స్తోపాటు మిఠాయిలపైనా గరిష్ఠ పన్నునే వేయాలి కదా అని నిపుణులు నిలదీస్తున్నారు. ప్రజారోగ్యం శీతల పానీయాల అంశంలోనే గుర్తొస్తుందా? అన్నది వారి వాదన. మరి.. మోతాదుకు మించిన చక్కెర.. పెట్ బాటిల్స్లో ఉన్నా, సంప్రదాయ స్వీట్ బాక్సుల్లో ఉన్నా ప్రమాదమే కదా.ఇదీ సంగతి..భారతీయ వైద్య



పరిశోధన మండలి (ఐసీఎంఆర్) వివరాల ప్రకారం.. మనం రోజూ తీసుకునే క్యాలరీల్లో చక్కెర ద్వారా వచ్చేవి 5 శాతాన్ని మించకూడదు. నిజానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) సూచించిన 10 శాతం కంటే ఇది తక్కువే. దేశంలో పెరుగుతున్న చక్కెర వినియోగం, తద్వారా వస్తున్న అనారోగ్య సమస్యలకు ఐసీఎంఆర్ మార్గదర్శకాలు నిదర్శనం. ఇక నగర, పట్టణ ప్రాంత ప్రజలు రోజూ 80–90 గ్రాముల చక్కెరను తింటున్నారు. అసలు మోతాదు కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ. స్వీట్ల విషయానికొస్తే.. భారతీయులకు ఎంతో ప్రత్యేకం. ఇవి లేకుండా పండుగలు, శుభకార్యాలను ఊహించలేమంటే అతిశయోక్తి కాదు. అయితే కార్బోనేటెడ్ డ్రింక్స్తో పోల్చితే ఈ మిఠాయిల్లో వాడే చక్కెర శాతమే ఎక్కువ. ఒక్క గులాబ్ జామూన్లో 56 గ్రాముల పిండి పదార్థాలుంటాయి. వీటిలో చక్కెరే అధికం. అయితే 250 ఎంఎల్ కూల్డ్రింక్లో 26 గ్రాములే ఉంటాయి. దీంతో మిఠాయిలు మితిమీరి తింటే శరీరంలో ఇన్సులిన్ స్థాయిలు పెరిగి ఫ్యాటీ లివర్, ఊబకాయం, డయాబెటిస్, మెటబాలిక్ డిస్ఫంక్షన్ సమస్యలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దేశంలో 10.1 కోట్ల షుగర్ వ్యాధిగ్రస్తులున్నారు. మరో 13.6 కోట్ల మందికి షుగర్ వ్యాధి ముప్పు పొంచి ఉన్నదని లెక్కలు చెప్తున్నాయి. అంటే ప్రతీ ఐదుగురిలో దాదాపు ఒకరికి షుగర్ వ్యాధి లక్షణాలున్నాయని చెప్పవచ్చు.

అయినప్పటికీ మన జీఎస్టీ కౌన్సిల్ దీన్ని పూర్తిగా విస్మరించింది. పాశ్చాత్య సంస్కృతి పేరిట కోలాలపై పన్నును పెంచి సంప్రదాయం ముసుగులో మిఠాయిలకు తగ్గించింది.రాజకీయాలు వద్దు..మిఠాయిలపై జీఎస్టీని తగ్గించడం వెనుక మోదీ సర్కారు రాజకీయ ప్రయోజనాలున్నాయన్న వాదనలు ఇప్పుడు అంతటా గట్టిగా వినిపిస్తున్నాయి. మిఠాయి వ్యాపార సంఘాల నుంచి, ముఖ్యంగా గుజరాత్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందనే పన్ను భారాన్ని గతంతో పోల్చితే 13 శాతం దించారని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య నిపుణులు ఈ తరహా విధానాలు సరికావని ఖండిస్తున్నారు. చక్కెర వినియోగం బాగా తగ్గాలని, లేకుంటే భవిష్యత్తు తరాలకు పెద్ద ముప్పుగా పరిణమిస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. కోలాలు, ఇతర బేవరేజెస్తో ఆరోగ్యానికి ఎంత ప్రమాదం ఉందో.. మిఠాయిలతో కూడా అంతేనని, ఈ విషయంలో రాజకీయాలను పక్కనబెట్టి, ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేయాలని కోరుతున్నారు.ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే..చక్కెర ఆధారిత పానీయాలపై 40 శాతం జీఎస్టీ మంచిదే. ఈ నిర్ణయం ఆధునిక పోకడలకు, ముఖ్యంగా యువతకు వ్యసనంగా మారిన ఆయా కూల్డ్రింక్స్, ఎనర్జీ బేవరేజెస్ వినియోగానికి కొంతైనా అడ్డుకట్ట వేయగలదు. అయితే మారిన జీవనశైలితో వచ్చే వ్యాధులపై కేంద్ర ప్రభుత్వానికి నిజంగా ఆందోళన, చిత్తశుద్ధే ఉంటే చేయాల్సినవి ఇవి.. అంటూ ఆరోగ్య ఉత్పత్తులపై ఈ మేరకు హెచ్చరికల్ని ముద్రించాలి.ప్రసాదాలు, పండుగ బహుమతులు, పెండ్లిళ్లు ఇతర శుభకార్యాల్లో కొంత మినహాయింపు ఉండొచ్చు. అయినప్పటికీ ఆరోగ్యం సంక్షోభంలో పడితే మాత్రం ఉపేక్షించవద్దు.సంప్రదాయ తీపి వంటకాల్లో చక్కెరను తక్కువగా వాడాలని, చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఇతర ఆరోగ్యకర పదార్థాలను ఎంచుకునే చిరు వ్యాపారులకు వివిధ ప్రోత్సాహకాలను అందజేయాలి.చక్కెర వినియోగంతో కలిగే దుష్పరిణామాలను దేశవ్యాప్తంగా తెలియజేయాలి. ప్రజలందరిలో అవగాహన పెరిగేలా కార్యక్రమాలు చేపట్టాలి

# యూపీఐ చెల్లింపులు రూ.80 వేల కోటు


ఒక్క రోజులో జరిగే లావాదేవీల విలువ ఇదీ దేశంలో డిజిటల్ లావాదేవీలు రోజు రోజుకూ జోరందుకుంటున్నాయి. ప్రస్తుతం ఐదు రూపాయల కొత్తిమీరకు, రూ.ఐదు వేల షాపింగ్కు, లక్ష రూపాయల బంగారం కొనుగోలుకు కూడా యూపీఐ ద్వారానే చెల్లింపులు జరుగుతున్నాయి. దేశంలో డిజిటల్ లావాదేవీలు రోజు రోజుకూ జోరందుకుంటున్నాయి. ప్రస్తుతం ఐదు రూపాయల కొత్తిమీరకు, రూ.ఐదు వేల షాపింగ్కు, లక్ష రూపాయల బంగారం కొనుగోలుకు కూడా యూపీఐ ద్వారానే చెల్లింపులు జరుగుతున్నాయి. ఇప్పుడు ఎవరి పర్సులో చూసినా డెబిట్, క్రెడిట్ కార్డులే తప్ప నగదు అంతగా కనిపించడం లేదు. ఈ ఏడాది జూన్ నాటికి దేశంలో రోజువారీ యూపీఐ లావాదేవీల సగటు 61.3 కోట్లు దాటిపోయింది. వాటి విలువ రూ.80 వేల కోట్లు. 2027 నాటికి రోజువారీ యూపీఐ లావాదేవీల సంఖ్య 100 కోట్లకు చేరుకుంటుందని నిపుణుల అంచనా. ప్రస్తుతం యూపీఐ లావాదేవీల్లో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచింది. ఎన్పీసీఐ డాటా ప్రకారం.. జూన్ నాటికి మహారాష్ట్ర, కర్ణాటక, యూపీ వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

**రూ.80 వేల కోట్లకు పెరిగిన విలువ**

2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రోజుకు 60 నుంచి 61.3 కోట్ల చొప్పున ప్రతి నెలలో 1,800 కోట్లకుపైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. 2017 జూన్లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది జూన్ నాటికి అది 1,750 రెట్లు పెరిగి 61.3 కోట్లకు చేరింది. ఇదే సమయంలో రోజువారీ యూపీఐ లావాదేవీల విలువ రూ.80 వేల కోట్లకు పెరిగింది.

**అగ్రస్థానంలో మహారాష్ట్ర**ఎన్పీసీఐ డాటా ప్రకారం.. ఈ ఏడాది జూన్ నాటికి యూపీఐ లావాదేవీల్లో మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ వరుసగా తొలి 4 స్థానాల్లో నిలువగా.. కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ రూ.47.78 కోట్ల లావాదేవీలతో చిట్టచివరన ఉన్నది. గత నెల మహారాష్ట్రలో రూ.2,11,433.62 కోట్ల విలువైన 1,741.88 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఇది జూన్లో దేశవ్యాప్తంగా జరిగిన మొత్తం యూపీఐ లావాదేవీల సంఖ్యలో 9.47 శాతానికి, విలువలో 8.80 శాతానికి సమానం. ఇదే సమయంలో తెలంగాణ వ్యాప్తంగా రూ.1,18,822.08 కోట్ల విలువైన 738.37 మిలియన్ల లావాదేవీలు జరిగినట్టు ఎన్పీసీఐ వెల్లడించింది.

**సాధారణ పరిమితి రోజుకు రూ.లక్ష**



సాధారణ వినియోగదారులు యూపీఐ ద్వారా రోజుకు 20 లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. ఆ లావాదేవీల మొత్తం విలువ రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు ఉండొచ్చు

# త్వరలో కొత్త బ్యాంకులు?.. 2014 తర్వాత మళ్లీ బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయనున్న ఆర్బీఐ




దేశంలో కొత్త బ్యాంకులు రాబోతున్నాయి. దశాబ్దకాలం తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మళ్లీ బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి దోహదపడేలా బ్యాంకింగ్ రంగ విస్తరణపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ చర్చిస్తున్నట్టు చెప్తున్నారు. ఇందులోభాగంగానే 2014 తర్వాత మరోసారి నూతన బ్యాంకుల కోసం ఆర్బీఐ లైసెన్సులు ఇచ్చే వీలుందని ఓ కథనంలో బ్లూంబర్గ్ పేర్కొన్నది. దేశంలో కొత్త బ్యాంకులు రాబోతున్నాయి. దశాబ్దకాలం తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మళ్లీ బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి దోహదపడేలా బ్యాంకింగ్ రంగ విస్తరణపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ చర్చిస్తున్నట్టు చెప్తున్నారు. ఇందులోభాగంగానే 2014 తర్వాత మరోసారి నూతన బ్యాంకుల కోసం ఆర్బీఐ లైసెన్సులు ఇచ్చే వీలుందని ఓ కథనంలో బ్లూంబర్గ్ పేర్కొన్నది. అయితే అటు ఆర్థిక శాఖ నుంచిగానీ, ఇటు ఆర్బీఐ నుంచిగానీ దీనిపై ఎలాంటి స్పందనా రాలేదు. కానీ ఈ వార్తల ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్లలో మాత్రం కనిపించింది. నష్టాల నుంచి బ్యాంకింగ్ షేర్లు కాస్త కోలుకోగలిగాయి. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు జీడీపీలో బ్యాంక్ ఫండింగ్ దాదాపు 130 శాతానికి పెరగాల్సిన అవసరం కనిపిస్తున్నది. ప్రస్తుతం ఇది 56 శాతంగానే ఉన్నది. అందుకే బ్యాంకింగ్ సేవల విస్తరణ అనివార్యంగా కేంద్రం, ఆర్బీఐలకు తోస్తున్నది.

**ఇదీ సంగతి..**

బ్యాంకుల ఏర్పాటుకు ముందుకు వచ్చే బడా సంస్థలకు షేర్హోల్డింగ్పై ఆంక్షలతో లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకొనేందుకు అనుమతించే అవకాశాలున్నట్టు సమాచారం. అలాగే ఇప్పుడున్న బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్బీఎఫ్సీ)లను పూర్తిస్థాయి బ్యాంకులుగా సేవలందించేలా ప్రోత్సహించాలని కూడా కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు చెప్తున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో విదేశీ మదుపరుల వాటాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్టూ తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ వాటా 20 శాతానికి మించరాదు. ఈ స్థాయికి పెరగాలన్నా ప్రభుత్వ అనుమతి కావాల్సిందే. నిజానికి బ్యాంకింగ్ లైసెన్సులకు దరఖాస్తు పెట్టుకోవడానికి వీల్లేకుండా భారీ వ్యాపార, పారిశ్రామిక సంస్థలపై 2016లోనే మోదీ సర్కారు నిషేధం విధించింది. అయితే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే ఆంక్షలతో కూడిన అనుమతులు వస్తాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకింగ్ ప్రయోజనాల దుర్వినియోగం, దివాలా వంటి ప్రమాదాలు పొంచి ఉండటమే ఇందుకు కారణమని అంటున్నారు.

**బ్యాంకుల విలీనం**

చిన్న బ్యాంకులను విలీనం చేసి పెద్ద బ్యాంకులను ఏర్పాటు చేస్తే లాభదాయకంగా ఉంటుందన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. దీంతో మరికొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా బ్యాంకులు ఇతర బ్యాంకుల్లో కలిసిపోయాయి. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లోగల కొన్ని ఎన్బీఎఫ్సీలను పూర్తిస్థాయి బ్యాంకింగ్ సర్వీసుల్లోకి వచ్చేలా ప్రోత్సహించాలని కేంద్రం చూస్తున్నది. బ్లూంబర్గ్ వివరాల ప్రకారం భారత్ తరఫున ప్రస్తుతం ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీలు మాత్రమే ఆస్తులపరంగా ప్రపంచంలోని టాప్–100 బ్యాంకుల్లో ఉన్నాయి

# టాప్గేర్లో ఈవీల విక్రయాలు.. జూన్లో 28 శాతం వృద్ధి

ఫాడా వెల్లడి దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తున్నది. గత నెలలో దేశీయంగా 1.80 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తున్నది. గత నెలలో దేశీయంగా 1.80 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన వాహనాలతో పోలిస్తే 28.60 శాతం అధికమని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్ల అసోసియేషన్ (ఫాడా) తాజాగా వెల్లడించింది. ఈ–ప్యాసింజర్ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది. ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన అమ్మకాలు 7,323 యూనిట్ల నుంచి 13,178 యూనిట్లకు చేరుకున్నాయి. మొత్తం వాహన విక్రయాల్లో ప్యాసింజర్ వాహనాల వాటా 4.4 శాతానికి ఎగబాకిందిఅలాగే 60, 550 యూనిట్ల ఎలక్ట్రిక్ త్రి–చక్ర వాహనాలు కాగా, 1,05,355 యూనిట్ల ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కమర్షియల్ వాహనాలు ఏడాది ప్రాతిపదికన రెండింతలు పెరిగి 1,146 యూనిట్లకు చేరుకున్నాయి. పెట్రోల్ ధరలు గరిష్ఠ స్థాయిలో ఉండటంతో వాహన కొనుగోలుదారులు ఈవీలపై ఆసక్తి చూపుతున్నారని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక స్కీంలు కూడా ఆకట్టుకుంటున్నాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. చార్జింగ్ స్టేషన్లు అత్యధికంగా ఏర్పాటుకావడంతో చార్జింగ్ ఇబ్బందులు కూడా లేకుండా పోయాయన్నారు



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 07 - 09 - 2025

# ఓటీటీలో హారర్, కామెడీ సినిమా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?




టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సినిమా 'బకాసుర రెస్టారెంట్'.. ఆగష్టు 8న థియేటర్‌లోకి వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. ఎస్‌జే శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటించాడు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ ముఖ్యపాత్రల్లో నటించారు. 'బకాసుర రెస్టారెంట్' హారర్, థ్రిల్లర్, మైథాలజీ కాన్సెప్ట్‌తో స్టోరీ ఉంటుంది. అయితే, ప్రేక్షకులకు పెద్దగా కనెక్ట్ కాలేదు. కానీ, ఓటీటీ ప్రేక్షకులకు నచ్చే ఛాన్స్ ఉంది. సెప్టెంబర్ 12న 'సన్‌నెక్స్ట్' (%ాబఅ చీఞ%)లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటన వచ్చేసింది. మన స్నేహితుడు అనివార్య కారణాల వల్ల మనకు దూరమైతే ఎంతటి బాధ ఉంటుందో ఈ సినిమాలో చూపించారు. ఆపై కామెడీ ఎటూ ఉండటంతో ఓటీటీ ప్రేక్షకులకు మంచి కాలక్షేపాన్ని ఇచ్చే సినిమా అని చెప్పవచ్చు. పరమేశ్వర్(ప్రవీణ్) ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నలుగురు స్నేహితులతో కలిసి ఓ రూమ్‌లో ఉంటూ ఇష్టం లేకపోయినా డబ్బుల కోసం ఆ జాబ్ చేస్తుంటాడు. ఎప్పటికైనా ఓ రెస్టారెంట్ పెట్టాలనేది ఆయన కోరిక. ఓ సారి తన కోరికనే స్నేహితులతో పంచుకోగ.. డబ్బుల కోసం యూట్యూబ్ లో ఘోస్ట్ వీడియోలు చేద్దామని సలహా ఇస్తారు. అనుకున్నట్లే మొదటి వీడియో బాగా వైరల్ అవుతుంది. రెండో వీడియో కోసం ఓ హెూస్ట్ హౌస్‌కి వెళ్తారు. అక్కడ వీరికి ఒక తాంత్రిక పుస్తకం దొరుకుతుంది. దాన్ని వాడి డబ్బులు సంపాదించుకోవాలనుకుంటారు. అందులో రాసి ఉన్నట్లుగా మంత్ర పూజ చేయగా.. నిమ్మకాయలోకి 200 ఏళ్ల క్రితం నాటి ఆత్మ వస్తుంది. ఆ ఆత్మకు ఆకలి ఎక్కువ. ఇంట్లో ఉన్న ఫుడ్ అంతా తినేస్తుంది. ఆ నిమ్మకాయలో ఉన్న ఆత్మను కట్టడి చేసేందుకు ప్రయత్నించగా.. పరమేశ్వర్ రూమ్‌లోకి వచ్చిన అంజిబాబు(ఫణి) శరీరంలోకి వెళ్తుంది. అంజిబాబు శరీరాన్ని ఆవహించిన ఆత్మను పొగొట్టేందుకు పరమేశ్వర్ గ్యాంగ్ చేసిన ప్రయత్నాలు ఏంటి? బక్క సూరి(వైవా హర్ష) ఎవరు? రెస్టారెంట్ పెట్టాలన్న పరమేశ్వర్ కోరిక నెరవేరిందా? లేదా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# భగత్ సింగ్ వేగం బాగుందయ్యా




ఎప్పుడు ఏ సమయంలో పవన్ కళ్యాణ్ బిజీ అవుతారో తెలియదు కాబట్టి తనకిచ్చిన బంగారం లాంటి డేట్లను వృథా చేయకుండా దర్శకుడు హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ ని పరుగులు పెట్టిస్తున్నారు. ఈ ఏడాది విడుదల లేకపోయినా పోస్ట్ ప్రొడక్షన్ కి ఎక్కువ సమయం కేటాయించి ప్రమోషన్ల కోసం ప్రత్యేక ప్లానింగ్ లో ఉన్నట్టు ఇన్ సైడ్ టాక్. ఇటీవలే ఒక పాట షూట్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మొన్న పవన్ పుట్టినరోజుకి విడుదల చేసింది దాని స్టిల్లే. నిజానికి స్టెప్పుతో కూడిన చిన్న వీడియోని వదలాలనే ఆలోచన వచ్చిందట గాని ఓజి ఫీవర్ లో ఉన్న ఫ్యాన్స్ ని డిస్టర్బ్ చేయడం ఇష్టం లేక పోస్టర్ తో సరిపెట్టారు.ఇప్పుడు మరో సాంగ్ కోసం రంగం సిద్ధమైపోయింది. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో శనివారం నుంచి దీని షూట్ మొదలుపెట్టబోతున్నట్టు సమాచారం. ఇందులో కూడా క్రేజీ నృత్య భంగిమలు ఉంటాయని తెలిసింది. హరీష్ శంకర్ ముందు పలు సవాళ్లున్నాయి. తేరి రీమేకనే ప్రచారం ఉస్తాద్ భగత్ సింగ్ హైప్ మీద తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిది ఒరిజినల్ కథని ఆయన చెబుతున్నారు కానీ తెరమీద చూశాక తప్ప అభిమానులు నమ్మలేని పరిస్థితి. ఇదలా ఉంచితే హైప్ లో పీక్స్ ని చూసిన ఓజి తర్వాత వస్తున్న సినిమాని హరీష్ శంకర్ డైరెక్ట్ చేశారు. సో ఆ హిట్టుని హీటుని అదే రీతిలో కొనసాగించాలి. అందుకే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండేలా స్క్రిప్ట్ లో పలు మార్పులు చేసుకున్న హరీష్ శంకర్ మీద గబ్బర్ సింగ్ రేంజ్ విజయం ఇవ్వాల్సిన అతి పెద్ద బాధ్యత నెత్తి మీద ఉంది. ఇవి కాకుండా మిస్టర్ బచ్చన్ చేసిన గాయం పెద్దదే. రవితేజకో మర్చిపోలేని హిట్టు పడుతుందనుకుంటే పెద్ద డిజాస్టర్ దక్కింది.



# హైప్ పెంచుతున్న హీరోయిన్ పోస్ట్

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ చిత్ర శుక్ల 'దక్ష' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెడికల్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మంచు లక్ష్మీ ప్రసన్న, సిద్ధిఖీ, కలెక్షన్ కింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత మోహన్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డైమండ్ రత్నబాబు అందించిన కథతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విశ్వంత్, మహేష్, విరేన్, తంబి దొరై, సముద్రఖని, కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మంచు ఎంటర్టైన్మెంట్స్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అచ్చు రాజమణి సంగీతం అందిస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ మూవీ మేకర్స్ హీరోయిన్ చిత్ర శుక్ల పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆమె 'మిథిలా' పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ చిత్ర ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "మిథిలా ముఖం అమాయకంగా కనిపిస్తుంది. కానీ మీరు తెలుసు అనుకున్న.. ప్రతి దాన్ని బద్దలు కొట్టే రహస్యాలతో ఆమె పాత్ర ఉండబోతుంది. ప్రపంచంలో సున్నితమైన స్వరంతో ఉంటుంది. కానీ ఆమె సైలెన్స్‌ను బలహీనతగా పొరపాటు పడకండి. నియమాలను తిరగరాయడానికి 'దక్ష' మీ ముందుకు వస్తోంది" అనే క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రేక్షకుల్లో హైప్ పెంచుతోంది.

# ఓనం స్పెషల్.. దిల్ రాజు భార్య చీరకట్టులో మెరిసిపోయిందిగా..!

ఈ ఏడాది సెప్టెంబర్ 5న మూడు పండుగలు ఒకేసారి రాగా, దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. నేడు ఉపాధ్యాయ దినోత్సవం, మిలాద్-ఉన్-నబి, కేరళ రాష్ట్రంలో ఓనం.. ఈ మూడు వేడుకలు ఒకే రోజు రావడం విశేషం. ఇందులో ఓనం పండుగ కేరళలో చాలా ఫేమస్. కేరళలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగని మలయాళీలు చాలా సంతోషంగా జరుపుకుంటారు.అయితే ఈ పండుగ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు భార్య తేజస్వినీ ఎంతో అందంగా ముస్తాబై సోషల్ మీడియాలో మెరిసింది. కేరళ ట్రెడిషనల్ వైట్ అండ్ గోల్డ్ చీరకట్టులో తేజస్వినీ ఆకట్టుకుంది. తన పండుగ లుక్ ఫోటోలు సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ, అందరికీ "ఓనం శు భాకాంక్షలు" తెలిపింది. ఓనం పండుగను పురస్కరించుకుని పలువురు సినీ ప్రముఖులు కూడా బ్యూటీఫుల్ మూమెంట్స్ ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటున్నారు. తేజస్విని ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. "అందం అంటే ఇదే", "సింపుల్ అండ్ ఎలిగెంట్", "మలయాళ అమ్మాయి అనిపిస్తోంది" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. గతంతో పోలిస్తే తేజస్వినీ ఇప్పుడు సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా మారింది. తన పర్సనల్ మరియు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన ఫోటోలు, వీడియోలను తరచూ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటోంది. ఓనం అంటే కేవలం పండుగ మాత్రమే కాదు, అది కేరళ సంస్కృతి, సంప్రదాయం.ఇది మహాబలి చక్రవర్తి ఆగమనాన్ని స్వాగతించే సందర్భం. సంప్రదాయ వస్త్రధారణ, పూకలం (పూల ముగ్గులు), సద్య (విందు భోజనం)లతో మలయాళీలు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ విధంగా, దిల్ రాజు భార్య తేజస్వినీ తన ట్రెడిషనల్ లుక్‌తో ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతంలో ఎక్కువగా భర్త దిల్ రాజు, తనయుడు అన్వి రెడ్డితో కలిసి దిగిన ఫోటోలు లేదా వీడియోలు షేర్ చేసేది తేజస్విని. కానీ ఇప్పుడు ఆవిడ పర్సనల్ ఫోటోలు ఎక్కువగా షేర్ చేస్తున్నారు.అవి తెగ వైరల్ అవుతున్నాయి.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332